

# సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

16లో..




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 09, మే 2025 | 16 పేజీలు




2 లో..

బాంబు పేలుళ్లలో మృతిచెందిన జవాన్లు



# కర్రెగుట్టల్లో.. బాంబుల మోత

ఐఈడి బాంబు పేలి నలుగురు జవాన్ల మృతి...

భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయన్న విషయం స్పష్టత లేదు..?

ములుగు

జిల్లా క్రైమ్, (వెంకటాపురం)

**ప్రభాతవార్త :** కర్రెగుట్టల పరిసరాలను జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు ఐఈడి బాంబు పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు,ఆర్ఎస్ఐ మృతి చెందారన్న వార్త తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనం కలిగించింది. ఈ ఘటనపై పలువురు మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సరిహద్దులలో యుద్ధ వాతావరణం తలపిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో వాజేడు వెంకటాపురం మండలాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. గడచిన కొద్దిరోజులుగా తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దులలో ఉన్న కర్రెగుటలలో భద్రత బలగాలు చేపట్టిన క్యాబింగ్తో మన్యంలో మరింత అగ్గిరాజుకున్నట్టయింది. ఎదురుకాల్పుల ఘటనలో మావోయిస్టు మృతి చెందిన వార్తపై ఇప్పటివరకు భద్రతా బలగాల నుండి ఎటువంటి ధ్రువీకరణ లేదు. ఈ క్రమంలోములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం తడపాల గుట్టలపై మావోయిస్టులు అమర్చిన ఐఈడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతి చెందారు. వారి మృతదేహాలను ఎంజీఎం మార్చురీకి గ్రేహౌండ్స్ సిబ్బంది తరలించారు. మృతి చెందిన ముగ్గురు శ్రీధర్,సందీప్,పవన్ కళ్యాణ్ జవాన్లుగా గుర్తించారు. ఇదే ఘటనలో వరంగల్ మండలం



16 లో..

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

# ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో.. జిల్లాను ముందుంచాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పని తీరు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సామాజిక ఆరోగ్యకేంద్రములో ప్రసూతి సేవలతో పాటు డెలివరీలు నెలకు 50కి తగ్గకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15కి తగ్గకుండా డెలివరీ లు చేయాలని సూచించారు.అలాగే గర్భిణి స్త్రీకి సంబందించి రిజిస్ట్రేషన్ నుండి మొదలు కొని ప్రసూతి అయ్యేవరకు సేవాలోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని

# పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



16 లో..



8 లో..

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

- అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి


-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# శత్రు సేనలపై భారత సైన్యం విరోచిత పోరాటం

## పాకిస్థాన్ కు ఇదే సరైన గుణపాఠం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం చేస్తున్న పోరాటం అనన్య సామాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సింధూరకు సెల్యూట్ అన్నారు. త్రివిధ దళాల ధైర్యసహసాలతో భారత్ గర్విస్తుందన్నారు. పాకిస్తాన్ దేశానికి ఇదే సరైన గుణపాఠం అన్నారు. భారత ప్రభుత్వం దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్థాన్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్లో శత్రు సేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కోదాడలో గురువారం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు. ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుద ముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్యసహసాలను దేశం చూసి గర్విస్తుందని అన్నారు. భారత వైమానిక దళంలో పనిచేసిన అనుభవం తనకుందని అందులో యుద్ధ విమానాల పైలెట్గా యుద్ధ సమయంలో పనిచేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనిచేసిన అనుభవంతో చెబుతున్నానని అంటూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు గాను త్రివిధ దళాలు సమర్ధవంతంగా ఎంతో చాకచక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి పాకిస్థాన్కు సరైన గుణపాఠం నేర్పాయని ఉత్తమ అన్నారు.

## ఎకరాకు I.25లక్షల ఆదాయం, అంతర్ పంటలతో అదనంగా 4050వేల ఆదాయండ్రిప్ పై రాయితీ, నిర్వహణ ఖర్చు చెల్లింపు

### జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి

మిర్యాలగూడ. మే 8 ప్రభాతవార్త



ఆయిల్ ఫార్మ్ సాగు లాభాల పంట పండిస్తుందని, అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుం దని అన్నారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ డాక్టర్ కె. మధుసూదన్ రెడ్డి దామరచర్ల లో గురువారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై పతంజలి ఫుడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల గురించి రైతులకు వివరించారు. పామ్ ఆయిల్ పంట రైతు ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచే పంట అన్నారు. ప్రతి రైతు కేవలం ఒక పామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి రూ.1.25 లక్షల నికర ఆదాయం పొందవచ్చని, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో రూ. 4050 వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందన్నారు. ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్లో ఉండగా, 2.5 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు తెలంగాణ లోనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహ కాలను అందిస్తోందని అందులో ముఖ్యంగా బిందు సేద్యంకై సబ్సిడీ, ఎస్సి, ఎస్టీ రైతులకు 100శాతం రాయితి, బిసిలకు 90 శాతం , ఓసిలకు 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరా లకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితినిప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వీటితో పాటు మొక్కల కొనుగోలు పై కూడా ప్రభుత్వం సబ్సిడీనీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. అదే విధంగా ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తుందన్నారు. రైతులు సమయాన్ని వృధా చేసుకోకుండా తక్షణమే పామ్ ఆయిల్ తోటలను వేయాలని ఆయన సూచించారు. ఏరియా ఆఫీసర్ సుధాకర్ ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్స్ రామేశ్వర్, రాజా గ్రామంలో తిరిగి అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు శ్రీను,జీడయ్య, మొయినొద్దీన్,తదితరులు పాల్గొని తమ అనుభవా లను పంచుకున్నారు. గ్రామంలోని కొంత మంది రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకొచ్చి, అవసర పత్రాలను ఫీల్డ్ సిబ్బందికి అందజేశారు. గ్రామ రైతుల నుండి మంచి స్పందన వచ్చిందని ఏరియా ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## అమరులు ఎప్పుడూ చిరంజీవులే

### కామ్రేడ్ నిర్మల వర్ధంతి సభ ఎం డేవిడ్ కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు

మే 8 ప్రభాత వార్త తిప్పర్తి

ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకురాలు కామ్రేడ్ ఏనుగు నిర్మల 30వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తి మండల పరిధిలోని ఎర్రగడ్డలగూడెం గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఊరేగింపు నిర్వహించి, సభ జరిపారు. అనంతరం కామ్రేడ్ ఏనుగు నిర్మల స్మారక స్థూపం పై రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్ కుమార్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో అరుణోదయ కళాకారులు పాడిన పాటలు గ్రామ ప్రజలను ఆకర్షించాయి. మరింత ఉత్తేజపరిచాయి. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులందరూ చిరంజీవులేనని కొనియాడారు. తమ కోసం కాకుండా పేద వర్గాల ప్రజల కోసం ఉద్యమించిన వారు చిరకాలం (ఎంఎల్) కార్యకర్తగా, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అనేక పోరాటాలలో క్రియాశీలకంగా పాల్గొన్నదని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించిందని అన్నారు. స్త్రీ ,పురుష సమానత్వం కై, పురుషాధిపత్య భావజాలాన్ని వ్యతిరేకిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం నాయకత్వంలో అనేక పోరాటాలు నిర్మించిందని అన్నారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాళ్ల సమ్మె, కూలి రేట్ల పెంపు కోసం ఎర్రగడ్డలగూడెంలో పీడిత ప్రజలను ఏకం చేసి పోరాటాల వైపు నడిపించిందని అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ నిర్మలక్క ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాలలో భాగస్వాములు కావాలని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నాయని, ప్రజలపై పన్నుల భారాలను మోపి కార్పొరేట్కు రాయితీలు ఇస్తున్నాయని హెద్దేవా చేశారు. కార్మికులు, కర్షకులు మోడీ నూతన సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని, 12 గంటల పని విధానం కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను దోచిపెట్టడమే తప్ప కార్మిక వర్గానికి ఉపయోగ లేదని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు పూనుకోవాలని, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు పెంచాలని, రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని, సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించాలని, రుణమాఫీ చేయాలని, నిరుద్యోగ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, 16 రకాల రేషన్ సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజలు అమరుల స్ఫూర్తితో, కామ్రేడ్ నిర్మలక్క అందించిన పోరాట చైతన్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి పోలే పవన్, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ నాయకులు బిరెడ్డి సత్తిరెడ్డి, ఏనుగు సత్తిరెడ్డి, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, రావుల వీరేష్, జానపాటి శంకర్, పి.వై.ఎల్ జిల్లా నాయకులు అంబటి నరసయ్య, పిట్టల అనిల్, కల్లూరి అయోధ్య, పొట్లపల్లి రామకృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## కర్రెగుట్టల్లో బాంబుల మోత

(మొదటి పేజీ తరువాయి..)

పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఐ రణధీర్ తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రే హౌండ్స్ బలగాలు ధ్రువీకరించి.వరంగల్ కు చేరుకున్న డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర మార్చరీలో మృతదేహాలను సందర్శించి నివాళ్ళు ఆర్పించారు.అప్పటికే ఎంజీఎం మార్చురీ వద్దకు మృతుల కుటుంబ సభ్యులు,పెద్ద ఎత్తున పోలీసు అధికారు చేరుకున్నారు.ఈ ఘటన ఎలా జరిగింది అనే విషయంపై అధికారికంగా పూర్తి సమాచారం లేదు.

## నర్సంపేట ఏసీపీగా పున్నం రవీందర్ రెడ్డి

### కాజీపేట ఏసీపీగా ప్రశాంత్ రెడ్డి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు ఏసీపీలను బదిలీ చేస్తూ డీజీపీ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.నర్సంపేట ఏసీపీగా పున్నం రవీందర్ రెడ్డిని ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డిజిపి..... ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏసీపీ కిరణ్ కుమార్ డి జి పి కి అటాచ్ చేశారు. అలాగే హైడ్రా ఏసీపీగా బదిలీపై వెళ్లిన కాజీపేట ఏసిపి తిరుమల్ స్థానంలో కాజీపేట ఏసిపి గా ప్రశాంత్ రెడ్డి నియమిస్తూ డి జి పై ఉత్తర్వులుజారీ చేశారు.

## మావోయిస్టుల దాడిలో మరణించిన కానిస్టేబుల్ లకు నివాళులు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త



తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ ల పార్థివ దేహాల పై హన్మకొండ లోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా స్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ( సీతక్క)... నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్న పేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు డి జీ పి జితేందర్ గ్రేహౌండ్ ఐ జీ స్టీఫెన్ రవీంద్ర, నగర పోలీస్ కమిషనర్ మన్ ప్రీత్ సింగ్ తదితరులు ఉన్నారు.

## టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లాను టీ బీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటుచేసిన బ్రోస్ ఫౌండేషన్, ఆప్టిమస్ ఫార్మాషూటికల్ సెగ్మెంట్ ఫార్మసిటికల్ లోక్ భారతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ద్వారా టి బీ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం లోపం వలన టీవీ వస్తుంది కాబట్టి వైద్య సిబ్బంది టీవీ రోగులను గుర్తించి బలమైన ఆహారం, వైద్యం, న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించాలని టీవీ రోగుల కొరకు ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ పీఎం టీబీ ఎంబీఏ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగినది. టీబితో ఇబ్బంది పడేవారు. తప్పనిసరిగా ఆరు నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన టిబి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీలు ఇండస్ట్రీ వారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షేత్రగా ఉండాలని తెలిపారు.. ఈ సందర్భంగా బ్రోస్ ఫౌండేషన్ ద్వారా 4684 కిట్స్, ఆప్టిమస్ ఫార్మాసిటికల్స్ సెగ్మెంట్ లోక్ భారతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా 1429 కిడ్స్ టీబీ పేషెంట్లకు అందించడం జరిగింది.


# సీతారామ లిఫ్ఇరిగేషన్ ప్రాజెక్టు జలసాధన కోసం బహుముఖ పోరాటం

గార్ల, మే8 ప్రభాతవార్త:

సీతారామప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి నిర్దేశిత ప్రాంతాలు ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతాల జలసాధన కోసం బహుముఖ పోరాటానికి స్వీకారం చుట్టనున్నామని పలువురు వ్యక్తులు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. నిర్దేశిత ప్రాంతాలకు నీరందించకుండ విస్మరించి తీరని ద్రోహం చేయడమే కాకుండా ప్రాజెక్టు రీడిజైన్, రీఇంజనీరింగ్, రీఎస్టిమేషన్‌తో ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను విస్మరించి పెద్దమొత్తంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటునాయన్నారు. 9సంవత్సరాల కాలంలో ప్రాజెక్టు నిర్మాణంలో 10వేలకోట్ల



రూపాయలు ఖర్చు చేసినప్పటికి కొత్తఆయకట్టు ఒక్క ఎకరానికి కూడ నీరందించలేదని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అక్రమాలపై దేశంలో, రాష్ట్రంలో ఉన్న 100మంది అధికార, అనధికార, రాజకీయ ప్రముఖులకు 10మంది సంతకాలతో లేఖలు రాయనున్నామన్నారు. ఈనెల10వ తేదిన మండల కేంద్రంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు జలసాధన కమిటిని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, రైతుసంఘాలు, కులసంఘాలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి మండల కార్యదర్శి గుగులోత్ సక్రు, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, టిడిపి మండల నాయకులు రంగరాజుల శివాజి, కత్తిసత్యం, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వరలింగం, తెలంగాణ గిరిజనసంఘం నాయకులు హరినాయక్, బిజెపి మండల నాయకులు అజ్మీర రాము, న్యూడెమక్రసి నాయకులు మాళోత్ మాన్యనాయక్, కులసంఘాల నాయకులు చిలక నర్సయ్య, సంగిశెట్టి ప్రభాకర్, అంకెపాక కిరణ్‌కుమార్, వెంకటేష్, తదితరులున్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ

చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం బిజెపి ఆధ్వర్యంలో దేశ సమైక్యత కోసం సంఘీభావ ర్యాలీ చేపట్టారు. భారత త్రివిధ దళాల సైన్యం పాకిస్తాన్‌లో ఉగ్రస్థావరాలపై జరిపిన దాడికి విజయోత్సవంగా బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాకిస్తాన్ జెండాను ప్రధాన కూడలిలో కాల్చివేసి పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు ఇచ్చారు. అలాగే వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు మద్దతుగా జైహింద్, జై జవాన్, జైభారత్ అంటూ పలు నినాదాలు ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, నాయకులు వనపర్తి మల్లయ్య, ఉపాధ్యక్షుడు కందాల చంద్రమౌళి, వీరేంద్రనాథ్, ఈదునూరి విజయ్ కుమార్‌రెడ్డి, యువమోర్చ మండల అధ్యక్షుడు కోరె రాకేష్, మేర్గు యాకయ్య, పులుచేరు రవీందర్, మండల కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, దామెరుప్పుల పెద్ద శ్రీను, మేడి సంతోష్, వడ్లకొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండిపార్టీ క్రమశిక్షణ తప్పితే చర్యలు

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

నరసింహుల పేట... ప్రభాత వార్త8..



స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కార్యకర్తలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సంస్థ గత పార్టీ నిర్మాణ ఎంపిక నామినేషన్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంట్ ..500 సబ్సిడీ కళ్యాణ లక్ష్మి రైతు భరోసా రైతు బీమా మహిళలకు రుణాలు నిరుద్యోగులకు రాజీవ యువకిరణాలు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని కార్యకర్తలు ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసమే కృషి చేయాలి తప్ప ఒక వ్యక్తి లాభం కోసం పాటుపడకూడదని ఎవరైనా పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు పిసిసి అబ్జర్వర్ రవళి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ యూత్ మండల అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెహబూబ్ ఖాన్ కదుదుల రామకృష్ణ సతీష్ గౌడ్ రేఖ అనిల్ యాదవ్ తోట సురేష్ బైండ్ల ఐలయ్య వెంకన్న రఫీ రజినీకాంత్ రవీందర్ రెడ్డి కాసయ్యాకయ్య ఉప్పలయ్య మధుకర్ రెడ్డి ముఖేష్ మున్వర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు

మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :

మణుగూరు మండలంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఫార్మర్ ఐడీ విధానంలో భాగంగా ముమ్మరంగా రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గనెబోయినగుంపు గ్రామంలో వ్యవసాయశాఖ ఏఈవో లక్ష్మణరావు ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ గుర్తింపుకార్డు ఇచ్చేందుకు రిజిస్ట్రేషన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన ఫార్మర్ ఐడీ విధానంలో ప్రతిరైతుకు డిజిటల్ గుర్తింపుకార్డు జారీచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## దాతల సహకారంతో ఫ్రీజర్ ఏర్పాటు

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:




ప్రజల సమస్యల పరిష్కారంలో దాతలు ముందడుగు వేస్తున్నారు.మండలంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శవపేటిక ఏర్పాటు చేశారు. ఫ్రీజర్ ను వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద షెడ్డు నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. సుమారు రూ. 75 వేల విలువైన ఆధునిక ఫ్రీజర్, సుమారు రూ. 35 వేల ఫ్రీజర్ ను భద్ర పరిచే షెడ్డును పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. మున్నూరు కాపు సంఘం వెంకటాపురం మండల శాఖ కమిటి ఆధ్వర్యంలో విరాలాలు సేకరించి కొనుగోలు చేశారు. వెంకటా పురం, వాజేడు మండలాలకు చెందిన వారు ఎవరైనా వాడుకోని కార్యక్రమాలు అయిపోయిన వెంటనే తిరిగి జాగ్రత్తగా తీసుకు వచ్చి షెడ్ లో ఉంచాలని సంఘం నాయకులు కోరారు. ఫ్రీజర్ లేక పోవడంతో పార్థివ దేహాలను దూరపు బంధువులు వచ్చే వరకు భద్రపరిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘం పెద్దలు, సభ్యులు కూర్చొని చర్చించి సుమారు లక్ష పదివేల రూపాయలు విలువైన శవపేటికను షెడ్ నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. అవసరమైన వారు వెంకటాపురం మేజర్ పంచాయతీ సిబ్బంది తాటి శ్రీను సెల్ నెంబర్ 94 91357661, దేవరకొండ లక్ష్మణ్ సెల్ నెంబర్. 7036393517 లలో సంప్రదించాలన్నారు.

## గ్రామాలకు తరలిరండి

మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :

పల్లెలే మాపాఠశాలలు, ప్రజలే మాగురువులు అనే నినాదంతో ఈ నెల 6 నుంచి 13వరకు పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ పిలుపులో భాగంగా గ్రామాలకు తరలిరండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శులు మస్తాన్, అజయ్, ప్రణయ్ తెలిపారు. గురువారం మణుగూరు మండలంలోని కొండాపురం, రేగులగండి, తోగ్గూడెం గ్రామాల్లో పీడీఎస్‌యూ రాష్ట్రకమిటీ బృందం పర్యటించి సమస్యలపై సర్వే నిర్వహించారు. ఆదివాసీ గ్రామాల్లో అనేకసమస్యలు ఉన్నాయని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజాసమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420హామీలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ అన్నింటినీ తుంగలోతొక్కిందన్నారు. కేంద్రంలోని బీజేపీప్రభుత్వం మతోన్మాద ఫాసిజాన్ని దేశంలో అమలుచేస్తూ ప్రజలమధ్య కులమతాల పేరుతో చిచ్చుపెడుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు మానుకొని ప్రజాసమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్రనాయకులు మహేష్, దుర్గం ప్రణయ్‌కుమార్, రాగిని, అరుణ, కిరణ్, గాంధీ, భాను తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య

గార్ల, మే8 ప్రభాతవార్త:



పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాదసంఘటన మండలంలోని పాతపోచారం గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పాతపోచారం గ్రామానికి చెందిన యువకుడు పసుపులేటి నరేష్(26) లోన్‌లో జెసిబి, ట్రాక్టర్, లను తీసుకొని డ్రైవర్‌గా చేస్తు వచ్చిన డబ్బులతో జలసాలకు అలవాటు పడి మద్యం తాగుడు బానిసగా మారాడు. ఈక్రమంలో గత 6నెలలుగా జలసాచేస్తు తాగుడుకు బానిసై లోన్‌కు సంబందిత కిస్తీలను కట్టకుండా తాగుతు జల్సాగా తిరుగుతుండగా ఎందుకు తాగుతు జల్సాగా తీరుగుతున్నావని తల్లి మందలించింది. ఈవిషయమై గురువారం తెల్లవారు జామున పురుగుల మందు సేవించనట్లు, ఈవిషయమై ఖమ్మంలో ఉంటున్న తన అన్నయ్యకు ఫోన్‌ద్వారా సమాచారం అందించగా విషయాన్ని తెలుసుకున్న కుటుంబసభ్యులు హుటాహుటీనా ఖమ్మం ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతిచెందినట్లు మృతుడి తండ్రి పసుపులేటి రామయ్య ధరఖాస్తులో పెర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రైతులకు ఇబ్బంది పెట్టకుండా చూసుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

నరసింహుల పేట.... ప్రభాతవార్త8...



మండలంలోని ఐకెపి సెంటర్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని వసతులను ఏర్పాటు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ నిర్వాహకులకు సూచించారు గురువారం మండలంలోని ముంగిమడుగు గ్రామంలో మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నేచర్ పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ మ్యాచరు వచ్చిన వెనువెంటనే కాంటాలు నిర్వహించాలని అన్నారు. ఏఈఓ శరత్ కుమార్ రైతులు మంద నరేందర్ రెడ్డి పుల్లారెడ్డి బంగారి వీరన్న వెంకన్న ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# మోడల్ స్కూల్ భవన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు..?

### -బిజేపి మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్

**మహముత్తారం, మే 8, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని దొబ్బలపాడ్ మోడల్ స్కూల్ భవనం నిర్మాణం మోక్షం ఎప్పుడని బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ అన్నారు. గత పది సంవత్స రాలనుండి మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడ్ మోడల్ 8వ తరగతి గదులు మరియు విద్యార్థినిలా వసతి గృహ నిర్మాణానికి మోక్షం ఎప్పుడు కలుగుతుంది అని ప్రభుత్వం, అధికారులను ప్రశ్నించారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలకు పూర్తిగా అధికారులు, ప్రభుత్వం నిరక్ష ్యం వల్లనే అంత తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చింది అని అన్నారు. 8 తరగతుల గదులు నిర్మాణం కొరత



వల్ల పాఠశాల లో విద్యను అభ్యసించడం లో విద్యార్థులు ఇబ్బంది పడ్డారని ఆరోపించారు. అలాగే వసతి గృహం లేకపోవడం వల్ల విద్యార్థినులు ప్రతి రోజు ఇంటికి వెళ్లి రావడం కష్టాలు పడుతూ విద్య మీద శ్రద్ధ చూపలేక పోయారు అని చెప్పారు. నాయకులు జై కొట్టడం తప్పు కాదు కాని మహాముత్తారం మండలం పిల్లల భవిష్యత్ ని ఆగం చేసే నాయకులకు జై కొడుతూ ఇంకా పిల్లల భవిష్యత్ ని అంధకారంలో నెట్టొద్దు అని అధికార పార్టీ నాయకులను ఎద్దేవా చేసారు. ఎమ్మెల్యే మంత్రి అయి 2 సంవత్స రాలు దగ్గరికి వస్తున్న ఇప్పటి వరకు ఈ భవన నిర్మాణం ఊసే లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికి అయినా ఈ ప్రభుత్వం పిల్లల చదువు, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణం వేసవి సెలవులు పూర్తి అయిపోయే లోపు పూర్తి చేయాలనీ, లేకపోతే మహాముత్తారం బీజేపీ మండల శాఖ నుండి మంచి విద్యా వ్యవస్థ కోసం ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బీజేపీ మండల నాయకులు సిల్వరాజ్, మహేష్, వంశీ, నితిన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం ఎప్పుడు..?

### -మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లింగమల్ల సడవలి రావు

**మహముత్తారం, మే 8, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎందుకు ప్రారంభిస్త లేరని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లింగమల్ల సడవలి రావు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలలో మండలాలలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, మహాముత్తారంలో మాత్రం గోప్యంగా ఉంచుతున్నారన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదలను గుర్తించి అర్హులైన వారికే ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులు కాని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకూడదన్నారు. ప్రభుత్వం నియమించిన ఇందిరమ్మ కమిటీలు నిజమైన అర్హులను గుర్తించాలని, ఇంటింటి సర్వే చేసి ఇవ్వాలన్నారు. కొన్ని ఏళ్లుగా పూరి గుడిసెలో మగ్గుతున్న అనేక కుటుంబాలు ఉన్నాయన్నారు. ఎలాంటి ప్రభుత్వ పథకానికి నోచుకొని వేలమంది ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండలంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ఇప్పటికైనా ప్రారంభించాలని ఆయన కోరారు.

## కూలీలకు పని కల్పించని అధికారులపై చర్యలు తీసుకోవాలి..!

### -బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రవణ్



**కాటారం, మే 8, ప్రభాతవార్త**

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించని అధికారులపై చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రవణ్ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజుల నుండి ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించడం లేదని బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రవణ్ గురువారం ప్రకటనలో ఆరోపించారు. ఈవిషయమై స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్, మండల అధికారులను అడుగగా పై అధికారులను అడగండి అని పొంతన లేని సమాధానం ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ మాసంలో వర్షాలు కురిస్తే యధావిధిగా కూలీలు వ్యవసాయ పనులకు వెళ్తారని, ఉపాధి హామీ పనులు నడిచే ఏప్రిల్, మే మాసంలో 5వ తేదీ నుండి కూలీలకు పని కల్పించలేకపోయిన మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్కనే గత కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు ఉపాధి పనులు నడుస్తున్నాయని, కేవలం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు, దినసరి కూలీలకు ఉపాధి హామీ పనులు ఎందుకు కల్పించలేక పోయారో జిల్లా కలెక్టర్ విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా వెంటనే ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టాలని జక్కు శ్రవణ్ డిమాండ్ చేశారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**కాటారం, మే 8, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామానికి చెందిన చీర్ల రాజయ్య అనే వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాజయ్య అనారోగ్యంకు గురి కావడంతో ఆసుపత్రి చికిత్స కోసం ఖర్చులు అధికమై అప్పులు అయినట్లు తెలిపారు. దీంతో డిప్రెషన్‌కు గురై బుధవారం మధ్యాహ్నం ఇంటి పెరడులో ఉన్న పొలానికి కొట్టె గడ్డిమందు తాగి ఇంట్లోకి వచ్చి వాంతులు చేసుకున్నట్లు తెలిపారు. ఈక్రమంలో కుటుంబసభ్యులు గమనించి భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు.

## ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

**కాటారం, మే 8, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని చింతకాని క్రాస్ సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఇసుక లారీ ఢీకొన్న సంఘటనలో ఓవ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి రాజలింగు(55) అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వ్యక్తిగత పనులు ముగించుకొని కాటారం వైపు తిరుగుపయనమయ్యాడు. ఈక్రమంలో చింతకాని క్రాస్ వద్ద రాజలింగు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న ఇసుక లారీ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈప్రమాదంలో రాజలింగు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. ఇసుక లారీలతో అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మృతుడి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు నిరసన చేపట్టారు. ఈమేరకు కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనుమానిత వ్యక్తులు అగుపిస్తే సమాచారం అందించాలి

### -మహదేవపూర్ ప్రొహిబిషనరీ ఎస్సై సాయి శశాంక్

**మహదేవపూర్(కాటారం), మే 8, ప్రభాతవార్త**

అనుమానిత వ్యక్తులు అగుపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని మహదేవపూర్ ప్రొహిబిషనరీ ఎస్సై టి.సాయి శశాంక్ పిలుపునిచ్చారు. గురువారం మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామాన్ని సిబ్బందితో సందర్శించి గ్రామ ప్రజలతో మమేకమై మాట్లాడారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు కనిపించినట్లయితే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అలాగే యువత మాదకద్రవ్యాలు, గుడుంబా వైపు అలవాటు పడకుంగా ఉండాలని, ఎవరైనా వాటిని విక్రయించినట్లయితే తమకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో వారితో పాటు సివిల్ కానిస్టేబుళ్లు, టీజీఎస్పీ కానిస్టేబుళ్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రత

### -మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే

### -కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాల భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**కాళేశ్వరం, మే 8, ప్రభాతవార్త**



ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్.చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూలైన్‌లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐజి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ..సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుంచి భక్తులు హాజరువుతారని, భక్తులకు ఇబ్బందులకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర- ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐజికి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవపూర్ సీఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ కాటారం మండలం

### -బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్

**కాటారం, మే 8, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ కాటారం మండలం అని బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్ గురువారం ఆరోపించారు. లారీలను బందు చేస్తారేమో అనుకుంటే బారికెట్లు పెట్టించిన మంత్రి, అదే బార్ గేట్ల దగ్గర ప్రమాదంలో ప్రాణం తులిసేగారి రాజలింగం అని అన్నారు. గత ఎన్నికల్లో శ్రీధర్‌బాబు ప్రభుత్వములోకి రాగనే ఇసుక లారీల బంధు చేయిస్తా అని నియోజక వర్గ ప్రజలకు హామీ ఇచ్చి తద్వారానే అధికారంలోకి వచ్చినా శ్రీధర్ బాబు ఇసుక క్వారీల బంద్ చేపీయ్యకపోగా కనీసం లారీలను నియంత్రించడానికి అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే శ్రీధర్‌బాబు మనసు చలించిపోతదో చెప్పాలి అని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా మంత్రికి ఈ ప్రాంత ప్రజల ప్రాణాల పట్ల ప్రేమ ఉంటే ఇసుక లారీలను బంద్ చేపించి నియోజకవర్గంలో ఎవరు ఇసుక లారీల ద్వారా ప్రమాదాలకు గురికాకుండా చూడాలని అన్నారు. చనిపోయిన రాజలింగం కుటుంబానికి రూ.30లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# సమ్మెను వాయిదా వేసిన జెఎసి సాధించిందేమిటి?

## విశాల ఐక్య పోరాటానికి ఆర్టీసి కార్మికులు సిద్ధం

## కావాలిస్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ

*మే 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

కార్మిక సోదరీ, సోదరులారా!ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు వెళ్ళడం తప్ప మరో దారి లేదని భావించి 100 రోజులుగా సమ్మె ఏర్పాట్లు చేసిన ఇ.యు నాయకత్వంలోని జెఎసి సమ్మె ప్రారంభానికి కొన్ని గంటల ముందే సమ్మెను వాయిదా వేసింది. ఆర్టీసిలో సంపూర్ణ ఐక్యతతో పోరాడితేనే సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉందని, కార్మికులు కూడా నమ్మకంతో కదులుతారని ఎస్ డబ్ల్యూ ఎఫ్ చెప్పిన అభిప్రాయం సరైనదేనని నేటి అనుభవం రుజువు చేసింది. ఇప్పటికైనా ఆర్టీసిలో సంపూర్ణ ఐక్యత సాధించే వైపు ఆర్టీసిలోని కార్మిక సంఘాలన్ని ఆలోచించాలని టిఎస్ ఆర్టీసి. స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) అభిప్రాయపడ్తున్నది. ప్రభుత్వంతో చర్చలు ద్వారా పరిష్కారం అయిన విషయాలను కార్మికుల ముందుంచాలని జెఎసికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ విజ్ఞప్తి చేస్తున్నది. ఆర్టీసిలోని అన్ని సంఘాలను ఐక్యం చేయకుండా కార్మికులను పోరాటానికి సిద్ధం చేయకుండానే నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన జెఎసి నాయకత్వం, సమ్మెను విరమించి కార్మికుల ఆశలపై నీళ్ళు చల్లింది.సూత్రబద్ధంగా వ్యవహరించిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ : ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఎప్పుడూ ఇతర సంఘాలను నిందించడం కానీ, అవాస్తవాలను ప్రచారం చేయడం కాని, అసందర్భంగా విషయాలను ప్రచారంలోకి తీసుకోవడం కానీ, వ్యక్తిగత ప్రతిష్ట కోసం వ్యవహరించడం లేదు. ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా కొన్ని విషయాలను కార్మికులకు తెలియజేయవలసిన బాధ్యత మాపై వున్నది. ఆర్టీసిలో 2021 నుండి 2023 నవంబర్ వరకు అనేక ఆందోళనలు జెఎసి లుగానే నిర్వహించాము. 2023 డిశంబర్లో ఎన్నికలు జరిగిన సందర్భంలో ఆర్టీసి కార్మికోద్యమంలో సమీకరణలు మారాయి. ఈ నేపథ్యంలోనే 2024 ఏప్రిల్, మే + నెలల్లో టిఎంయు నాయకత్వం, ఎంప్లాయిస్ యూనియన్ లు జెఎసి ఏర్పాటు కోసం మీటింగ్లు ఏర్పాటు చేశారు. ఇద్దరు పిలిచిన మీటింగ్ లకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ హాజరయింది. జెఎసి ఏర్పాటు కావడం అనేది సమస్యల ప్రాతిపదికన వుండాలి, కార్మిక సంఘాల ఉమ్మడి అభిప్రాయం మేరకు సమస్యలు గుర్తించి, కార్యాచరణ వుండాలి అని ఇయు ఏర్పాటు చేసిన మీటింగ్లో ప్రతిపాదించాము. మేము చేసిన ప్రతిపాదన స్వీకరించకుండానే 6 సంఘాలతో జెఎసి ఏర్పాటు చేసినట్లు ఆ సంఘ నాయకత్వం ప్రకటన చేసింది. రెండు జెఎసిలలో ఏదో ఒక జెఎసి లో చేరి పని చేసినా విశాల ఐక్యత సాధ్యం కాదని, స్వతంత్రంగా పని చేస్తూనే సమస్యల ప్రాతిపదికన కలిసి వచ్చే సంఘాలతో కలిసి పని చేయాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా నిర్ణయించి, అనేక సమస్యలపై కృషి చేసింది. 2024 సెప్టెంబర్ 12న ఆర్టీసి అభివృద్ధి మహాలక్ష్మి ‌ ‌ ‌ ‌ ‌ ‌ ్మ సమస్యల పరిష్కారం కోసం సదస్సు నిర్వహించింది. అక్టోబర్ 5న ‘ఆర్టిసి రక్షణ కార్మికుల త్యాగాల దినం“ పాటించి అమరులకు నివాళులు అర్పించింది. పిఎఫ్ హయ్యర్ పెన్షన్ సమస్యలపై అక్టోబర్ 7న ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహించాము. గతంలో హయ్యర్ పెన్షన్ రిజెక్ట్ చేయబడి 7,373 మంది డబ్బులు ఇప్పించడం కోసం ఆర్టిసి యాజమాన్యంతో లేఖ రాయించడంతో పాటు అనేక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసింది. విద్యుత్ బస్లు ప్రజల్లో ఆర్టిసిలపై ప్రభావాలు అనే అంశంపై 2025 జనవరి 6న రాష్ట్ర సదస్సు నిర్వహించింది. సదస్సు నిర్ణయం మేరకు జనవరి 24, 25 తేదీల్లో డిమాండ్ బ్యాడ్జీలు ధరించారు. లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా 2024 సెప్టెంబర్ 23న బ్లాక్ డే గాను, ఫిబ్రవరి 5న డిమాండ్ డేగా పాటించాము. రెండు సమస్యలపై ఐఎన్టియుసి అనుబంధ స్టాఫ్ !! వర్కర్స్ యూనియన్ కలిసి వచ్చింది. + విద్యుత్ బస్ల సమస్యపై ఎస్ డబ్ల్యుఎఫ్ గానే రీజియన్ సదస్సు లు నిర్వహించింది.జూనియర్ అసిస్టెంట్ పరీక్షలకు కండక్టర్లతో పాటు డ్రైవర్లు, మెకానిక్ కు అవకాశం వచ్చేలా కృషి చేయడమే కాక, అప్లై చేసుకున్న వారిలో 1,000 మందికి పైగా కోచింగ్ క్లాసులను నిర్వహించింది. ఆర్టిసి పరిరక్షణ, విద్యుత్ బస్ స్కీమ్ మార్పులు వంటి సమస్యల పరిష్కారం కోసం ఏఐఆర్ డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో 2025 మార్చి 24న జరిగిన చలో పార్లమెంటుకు 200 మందిని సమీకరించింది. రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్తో మార్చి 20న రాష్ట్ర సదస్సు నిర్వహించి, ఏప్రిల్ 4న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించింది. ఆర్టిసిలో పరిణామాలు, ప్రభుత్వ వైఖరిపై అనేక కరపత్రాలు ముద్రించి పంచింది.ఈ క్రమంలో 2025 జనవరి 27వ తేదీన ఆర్టీసిలో సమ్మె నోటీసు ఇవ్వాలని ఇయు నాయకత్వంలోని జెఎసి నిర్ణయించి, 21వ తేదీన ప్రకటన చేశారు. 24వ తేదీతో రాసిన లేఖకు సమాధానంగా 5 అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చాము. “(1) కార్మికులను సమ్మెకు సిద్ధం చేయడం (2) అన్ని కార్మిక సంఘాలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చేందుకు కృషిచేయడం (3) సమ్మె నోటీసు ఇస్తామని ప్రకటన చేయడానికి ముందే అన్ని కార్మిక సంఘాలను సంప్రదించడం (4) సమస్యలపై ఉమ్మడి అభిప్రాయానికి రావడం. (5) ఉమ్మడి అభిప్రాయం మేరకు కార్యాచరణ నిర్ణయించడం. వీటిల్లో ఏ ఒక్కటి చేయకుండా జెఎసిగా ఏకపక్షంగా సమ్మె నోటీసు ఇవ్వడం సరైంది కాదని, ఇప్పటికైనా పునరాలోచన చేస్తారని ఆశిస్తున్నాము అని ఆ లేఖలో కోరాము. జెఎసి నాయకత్వం సానుకూలంగా ఆలోచించలేదు”.చివరగా ఏప్రిల్ 22 వ తేదీన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి హాజరయ్యారు. జనవరి 24వ తేదీ లేఖలో ప్రస్తావించిన 5 అంశాలకు ఇప్పటికీ ప్రాధాన్యత వుందని, జెఎసి మాత్రమే సమ్మెకు వెళితే జయప్రదం అవుతామని జెఎసి భావించవచ్చుని, కానీ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు సమ్మె జయప్రదమయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, అందరిని కలుపుకొని విశాల ఐక్యతతో ముందుకు వెళ్ళడానికి, అవసరమైతే మీరు జెఎసి గా చేసిన నిర్ణయాలను మార్చుకొనడానికి సిద్ధపడాలని, అలా జరగని పక్షంలో ప్రభుత్వం, యాజమాన్యందే పై చేయి అవుతుందని ఎస్ డబ్ల్యూ ఎఫ్ చెప్పింది. సమ్మెలో అన్ని సంఘాల వెనుక వున్న కార్మికులు పాల్గొనే విధంగా జెఎసి నాయకత్వం వ్యాఖ్యలు, ఉపన్యాసాలు, ప్రకటనలు వుండాలని సూచించాము. కార్మికులు పోరాటంలో వుంటే వాటిని నీరుగార్చే పని ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఎప్పుడూ చేయదని, జెఎసి సమ్మెకు మా మద్దతు వుంటుందని ప్రకటించాము. అయితే, మేము జెఎసి గానే ఐక్యంగా నిర్ణయం చేస్తామని, ఇతరులను సంప్రదించి నిర్ణయం చేయలేమనే వైఖరిని జెఎసి తీసుకున్నది. అంతేకాక టిఎంయు ఆశ్వద్దామ రెడ్డి నాయకత్వంలోని జెఎసి ని వారు గుర్తించడం లేదని, జెఎసి అంటే తమదేనని కూడా ఆ సమావేశంలో వారు ప్రకటన చేయడమే కాక, అదే వీడియోని వారే మీడియాకు విడుదల చేశారు. రెండు జెఎసి ల పేరుతో జరిగిన విషయాలలో ఆర్టీసి కార్మికోద్యమం స్థితి, ప్రభుత్వ విధానం పైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ స్పష్టమైన వైఖరితోనే వున్నదని జరిగిన పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసి కార్మిక సంఘాలు సంపూర్ణ ఐక్యత వైపు ఆలోచించాలని కోరుతున్నాం. మారింది ప్రభుత్వమే తప్ప విధానాలు కాదు: రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆర్టీసి కార్మికోద్యమం పట్ల ప్రభుత్వం వైఖరిలో పెద్ద మార్పు ఏమీ రాలేదు. కార్మికోద్యమంపై ఆంక్షలు కొనసాగుతూనే వున్నాయి. ఆర్టీసి యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య ద్వైపాక్షి ‌ ‌ ‌ ‌ ‌ ‌ క సంబంధాలు లేవు. వెల్ఫేర్ కమిటీలు రాజ్యమే కొనసాగిస్తున్నారు. కార్మికులు తమ బాధలు చెప్పుకొనే వ్యవస్థే లేదు. అయితే ఆర్పిఎస్ 2013 అరుయర్స్ చెల్లింపు, ఆర్పిఎస్2017 ప్రకటించడం వంటివి సానుకూలమైన అంశాలు.కార్మిక సంఘాలు సమ్మె నోటీసు ఇస్తే కూడా కనీసం ఒక్కసారైనా ఆ సంఘాలను పిలిచి మాట్లాడి, పరిష్కారానికి ప్రయత్నించలేదు. మరో రెండు రోజుల్లో సమ్మె జరుగనుండగా, మేం చర్చలకు సిద్ధంగా వున్నాము, ఎవరొచ్చినా చర్చిస్తాము అని మంత్రి గారు ప్రకటించారు. ఇక్కడ కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో కార్మిక సంఘాలు భాగమని, వారితో చర్చలు జరపడం బాధ్యత అని పాలకులు అంగీకరించడంలేదు. 2019లో జరిగిన 55 రోజుల సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం కూడా కార్మిక సంఘాలతో చర్చించలేదు. ప్రజా ప్రభుత్వమైన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణితో వ్యవహరించడం, ద్వైపాక్షి ‌ ‌ ‌ ‌ ‌ ‌ క చర్చలు జరుపకపోవడం బాధాకం ‘ం.ఇ చ్చిన హామీలను నెరవేర్చాలి సమ్మె విరమణ నేపథ్యంలో జెఎసి కి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోరుతున్నది. డబ్బులు లేవని ప్రభుత్వం అంటున్నది. డబ్బులతో సంబంధం లేని 11 డిమాండ్లను మే 5వ తేదీన వినతిపత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాం. కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేధింపులు ఆపాలని, పని భారం తగ్గించాలని, రూట్ సర్వే చేసి రన్నింగ్ టైమ్ ఇవ్వాలని, మహాలక్షి ‌ ‌ ‌ ‌ ్మ స్కీం అమలులో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని, టిటిఎ లకు 5 రోజుల డ్యూటీ తర్వాత 2 రోజులు సెలవు అమలు చేయాలని, బ్రీత్ ఎనైజర్స్ పరీక్షలో ఎం.వి. యాక్టు అమలు చేయాలని, సెలవు దినాలలో ట్రైనింగ్ పెట్టి ఇబ్బంది పెట్టవద్దని కోరుతూనే మరో 34 సమస్యలను అందులో ప్రస్తావించాము. ఇప్పటికైనా ఆర్టిసిలో కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి, ద్వైపాక్షి ‌ ‌ ‌ ‌ ‌ ‌ క సంబంధాలను మెరుగుపర్చాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. కార్మిక సంఘాలు, కార్మికులు కూడా సంపూర్ణ ఐక్యత వైపు ఆలోచన చేస్తారని ఆశిస్తున్నాము.

## సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన తహసిల్దార్

*హసన్ పర్తి, మే 8, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండల పరిధిలో పనిచేస్తున్న సీసీ కెమెరాల పనితీరును స్థానిక తహసిల్దార్ చల్ల ప్రసాద్ అధికారులను అడిగే తెలుసుకున్నారు. ముఖ్యంగా 66వ డివిజన్ హసన్ పర్తి లో ఉన్న సీసీ కెమెరాల పనితీరును కార్పొరేటర్ శివకుమార్ తో కలిసి ప్రత్యక్షంగా చూసి సమీక్షి ‌ ‌ ‌ ‌ ంచారు. మొత్తం 18 సీసీ కెమెరాల కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించి, అవి ప్రజల భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయని గుర్తించారు. భద్రతా పరంగా హసన్ పర్తి ని మరింత అభివృద్ధి చేయడం కోసం, మండల



పరిధిలో మొత్తం 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉందని తహసిల్దార్ అభిప్రాయపడ్డారు. అవసరమైన సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ శివకుమార్ కోరాడు. వీరి వెంట రెవెన్యూ సిబ్బంది, ఆకుతోట శాంతారాం కర్ణ సైతం ఉన్నారు.




## ఉపాధ్యాయులు నూతన అన్వేషణ,

## వినూత్న బోధనకు శ్రీకారం చుట్టాలి

## ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ డైరెక్టర్ రమేష్

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మే 8 :*

స్థానిక ఫాతిమా నగర్ లోనిబాలవికాస శిక్షణా కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 33 జిల్లాల నుండి వచ్చిన జిల్లా రిసోర్స్ పర్సన్ల రాష్ట్రస్థాయి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రం,



గణితశాస్త్రం డీఆర్పీలను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల విద్యాశాఖలో వస్తున్న మార్పులకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులకు సరైన శిక్షణ అందించాలని కోరారు. ఉపాధ్యాయులకు పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడం, నాణ్యమైన విద్యను అందించడం, వినూత్న కార్యక్రమాల ద్వారా బోధించడం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్ బోర్డుల ద్వారా ఐసిటీని ఉపయోగిస్తూ బోధించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని డిఆర్పిలకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వరంగల్ పాఠశాల విద్యా ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి, హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి, క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్ సి ఈ ఆర్ టి కోర్సు కోఆర్డినేటర్లు ఎల్లయ్య, గణపతి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షుడు రథంగపాణి రెడ్డి, సాంఘిక, గణిత శాస్త్రాల రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోట సాగులో అధిక దిగుబడులు.

## ఉద్యానవన అధికారి మధులిక.

*శాయంపేట, మే,8, (ప్రభాతవార్త)*

రైతులు ఆయిల్ ఫామ్ తోట సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని ఉద్యానవన అధికారి మధులిక అన్నారు. గురువారం మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో రైతు మాడ బుచ్చిరెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో క్షత్రియ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు పాటించాలన్నారు. అంతర్ పంట సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రిప్ ఎలా వాడాలి, పురుగుల నియంత్రణ, ఎలుకలు నియంత్రణ,జనుము వేయడం వల్ల కలిగే లాభాలపై వివరించారు. మెగ్నీషియం లాంటి పోషకాలను అంతర్ పంటలు గా వేయాలన్నారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, దేవేందర్ రెడ్డి, రైతులు దుంపల మహేందర్ రెడ్డి (బాస్), దూదిపాల నాగేశ్వర్ రెడ్డి, సంతోష్, మెతుకు తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అద్వాన్నంగా మారిన ఎర్రగడ్డ గ్రామంలో రోడ్లు,,,!!

**అంతర్గత రోడ్లు సరిగ్గాలేక అవస్థలు,**

**వర్షాకాలం అయితే బురదలో దిగబడటమే,**

**నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు.**

*తాడ్వాయి ప్రభాతవార్త మే08*



మండలకేంద్రమైన తాడ్వాయికి కూతవేటులో ఉన్నటువంటి నిరుపేదలు నివశిస్తున్న ఎరారగడ్డలో అంతర్గత రోడ్లు అద్వాన్నంగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రోజురోజుకు ఈగ్రామంలో నివశించే జనాబకూడ పెరుగుతున్నారన్నారు. పేదప్రజలు నిశిస్తున్న ఎర్రగడ్డలో మూడురోడ్లు గుంతలు పడినడవ లేనివిధంగా ఉందన్నారు మంగలికోటేష్ ఇంటిపక్కన గలగొందిరోడ్డుకు నల్లానీళ్లు వృదాగా పోతున్నాయి ఈ నీల్లన్నీరోడ్డుపై పడినగుంతలో నిలువచేరుతున్నాయి. దీంతొరోడ్డుపై నడవాలంటేనే ఆవాడవాసులు భయపడు తున్నామని,అంటున్నారు. గంగరాజు ఇంటిసందురోడ్డు కూడ గుంతలు పడిగోరంగా ఉందంటున్నారు. వర్షాకాలం వస్తె వాల్ల ఇబ్బందులు చెప్పలేని విదంగా ఉంటాయని అంటున్నారు. మండలకేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ఎర్రగడ్డ గ్రామంలో రోడ్లను అధికారులు చూడటంలేదు. మారుమూల ప్రాంతంలోని గ్రామాల పరిస్థితి ఇంకా ఏవిదంగా ఉంటుందో తెలుస్తుందన్నారు. నాయకులైతే ఎన్నికలు వస్తేనే ప్రజలు, ఓట్లు గుర్తుకు వస్తాయని, లేకపోతే ప్రజాసమస్యలు ప్రజలు గుర్తుకు వస్తాయన్నారు. అధికారుల కు అయితే చీమకుట్టినట్లు కూడలేదని అఅటున్నారు. ఇప్పటికైన ఎర్రగడ్డ గ్రామంలోని రోడ్లను పట్టించుకోవాని కోరుతున్నారు.

## మల్లూరు శ్రీ హేమాచల ఆలయం ఉత్సవ కమిటీ

*మంగపేట మే 8, ప్రభాతవార్త*



మండలంలోని మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ 13 మందితో కూడిన ఉత్సవ కమిటీని నియమించి గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 17 వరకు జరిగే శ్రీలక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు గాను యర్రంగారి సురేష్, నాసిరెడ్డి నాగిరెడ్డి, పల్నాటి సత్యం, దామెర సారయ్య, మండవ రామకృష్ణ, పూజారి నరేందర్, వేమా రవి, చంద్రపాటి శ్రీనివాసరావు, కాటబోయిన నర్సింహారావు, సప్పిడి వెంకటేశ్వర్లు, బోడ బొర్రయ్య, బొడ్డు సుధాకర్, పాయం అనితలను నియమించినట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గురువారం రోజు వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు.

## కర్నె తేజసాయికి సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 08 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు విద్యార్థిని కర్నె సాయితేజ ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో 552 మార్కులు సాధించినందుకుగాను ఏరియా తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, ఇజ్రాయిల్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, సేవ, వినయ్‌కుమార్, నరేష్, కళ్యాణ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, రేవన్, రఫీ, కుమారస్వామి, సమర్పన్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల సింహగర్జన చైతన్య ర్యాలీ

**హలో ముదిరాజ్ చలో వెంకటాపూర్**

**ముదిరాజు ర్యాలీని విజయవంతం చేయాలి**

**మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు రాజేందర్**

*ములుగు, మే 8, ప్రభాతవార్త :*



మేపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ఆదేశాల మేరకు ముదిరాజుల సింహ గర్జన చైతన్య ర్యాలీ లో భాగంగా ములుగు జిల్లా కమిటీ ఈరోజు పస్రా గ్రామంలోని లక్నవరం సొసైటీ చైర్మన్ ములుగు జిల్లా సీనియర్ ముదిరాజు నాయకులు వారితోపాటు పస్రా ముదిరాజ్ నాయకులను కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్నవరం చైర్మన్ పులిగుజ్జు వెంకన్న ముదిరాజు గారు మాట్లాడుతూ మెపా చేపట్టబోయే అన్ని కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ముదిరాజుల యొక్క విద్యా, ఉపాధి మరియు రాజకీయ చైతన్యం కోసం పాటుపడుతున్న మెపా అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు తదనంతరం ములుగు జిల్లా అధ్యక్షులు రాజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల చిరకాల కోరికైనా బి సి డి నుండి బీసీ ఏ గ్రూపులోకి మార్చి జాతిని విద్యా ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల సింహకర్జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట్ మెపా మండల అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కొటం సాంబయ్య ముదిరాజ్, మేప ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గణపాక సుధాకర్ కు దళిత రత్న అవార్డు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల సందర్భంగా, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన గణపాక సుధాకర్ కి, బుధవారం హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం చేతుల మీదుగా దళిత రత్న అవార్డును అందజేశారు.దళిత రత్న అవార్డు గ్రహీత గణపాక సుధాకర్ మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన అన్నారు. ఆదేవిధంగా తెలంగాణ ప్రజా చైతన్య సమితి అనే సంఘాన్ని ఏర్పాటు చేసి దళితుల హక్కుల కోసం, అలాగే దళితుల కోసం సమాన విద్యను, ఉచిత వైద్యాన్ని అందించాలని కోరుతూ ఒక ఉద్యమాన్నే నడిపేయమని అన్నారు. దళితుల కోసం చేసిన ప్రత్యేక సేవలే వలన అవార్డు దక్కేలా చేశాయని ఆయన అన్నారు. అలాగే సామాజిక ఉద్యమాల్లో పాల్గొంటూ, ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందించామని, అటవీ ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. అలాగే పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం, మొక్కలు నాటడం లాంటి మహోన్నత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. వారి సేవలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి దళిత రత్న అవార్డును బహుకరించింది. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణపాక సుధాకర్ మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఈ దళితరత్న అవార్డును అందించిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరగరి ప్రీతం కి, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ కి, అలాగే నాకు ఈ పురస్కారం రావడానికి కృషి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజనరసింహకి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్కకి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి, ఆదేవిధంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.




## వాహనదారుల వేసవి తాపాన్ని తీర్చుతున్న శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్

**నెల రోజుల నుండి చల్లని మజ్జిగ అందజేస్తున్న యాజమాన్యం**

**ఏర్, టాయిలెట్స్, రెస్ట్ రూమ్ ల ఏర్పాటుబంకు**

**యాజమాన్యానికి వినియోగదారుల కృతజ్ఞతలు**

*ములుగు, మే 8, ప్రభాతవార్త :*



ములుగు జాతీయ రహదారి పై జవహర్ నగర్ టోల్గేట్ వద్ద ఉన్న శ్రీ శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్ యాజమాన్యం వినియోగదారులకు సకల సౌకర్యాలు కల్పించింది. నిబంధన ప్రకారం బంకులో ఏఏ సౌకర్యాలు ఉండాలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసింది. గత నెల రోజులుగా బంకుకు వచ్చే వినియోగదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు చల్లని మజ్జిగ అందజేస్తున్నారు. జాతీయ రహదారిపై వివిధ వాహనాల్లో వచ్చిన వినియోగదారులు తన వాహనాలలో పెట్రోలు నింపుకోవడం తోనే, వాహనంలో ఎంతమంది ఉంటే ఎంతమందికి చల్లటి మజ్జిగ ఇచ్చి వారికి వేసవి తాపాన్ని తీర్చుతున్నారు. శ్రీ శ్రీనివాస ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ పంపు యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించి చల్లని మజ్జిగ, చల్లని నీళ్లు వాహనదారులకు ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ములుగు జిల్లాలోనే ఏ పెట్రోల్ బంక్ లో లేని సేవలను ఈ బంకులో కంపెనీకి ఒప్పుకున్న ప్రకారం ఇక్కడ సేవలందించడం గర్వకారణం. ఎండాకాలం వరకు వినియోగదారులకు మజ్జిగ అందజేస్తామని బంకు మేనేజర్ శ్రీనివాస్ ప్రభాతవార్తకు తెలిపారు. అలాగే పెట్రోల్ బంకులు మహిళలను నియమించుకొని వారికి ఉపాధి కల్పిస్తూ మహిళా సాధికారతను చాటుకుంటున్న పెట్రోల్ బంక్ యజమాని పద్మారావును పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా బంకు యాజమాన్యానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రాహుల్ నాయక్ తో పాటు పలువురు వినియోగదారులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ములుగు ఆసుపత్రికి రూ.20 లక్షల ఆపరేషన్ సిఆర్మ్ అందజేత

*ములుగు, మే 8, ప్రభాతవార్త :*



సి ఎస్ ఆర్ లో భాగంగా ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ ములుగు ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి కి 20 లక్షల విలువ గల ఎముకల విభాగానికి చెందిన ఆపరేషన్ సి ఆర్మ్ మెషిన్, ఓట్ లైట్, ప్రాక్చర్ టేబుల్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసిఐఎల్ హైదరాబాద్ సంస్థ చేసిన గొప్ప పనిని అభినందించారు. భవిష్యత్తులో ఆసుపత్రికి ఉపయోగపడే ఇటువంటి మంచి పనులు చేయడానికి ముందుకు రావాలని సంస్థ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్ , ఇసిఐఎల్ ప్రతినిధులు సి. మురలిధర్, సుధన్వ కుమార్, ఎడ్ (ఫైనాన్స్),రంజన్ శ్రీవాస్తవ, (ఫైనాన్స్)డాక్టర్ పి వేణు బాబు,ఎ రామకృష్ణ, డి పిరిషా, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి,ఎం కుమార్, యూనియన్ ప్రతినిధి ఎ సాంబా మూర్తి, కార్పొరేట్ప్రభుత్వ జనరల్ ఆ సుపత్రి డిపార్ట్మెంట్, డాక్టర్లు డాక్టర్లు, వినయ్, శాంతి, బిక్షపతి, బింగి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ ఇతర సిబ్బందిపాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-ధాన్యం కొనుగోళ్లలో సర్కారు విఫలం**

**-సీఎం రేవంత్‌రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు**

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పర్వతగిరి, మే 8, ప్రభాతవార్త

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో తన ఇంటి ఆవరణంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అధ్యక్షతన మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తల కష్ట సు:ఖాల్లో పాలుపంచుకుంటూ నిత్యం అందుబాటులో ఉంటున్నారన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. నేడు రాష్ట్రంలో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనేదిక్కు లేక రైతులు



ఆవేదన చెందుతున్నారన్నారు. హైదరాబాద్‌లో కూర్చొని అందాల పోటీలపై రేవంత్‌రెడ్డి సమీక్షలు చేస్తున్నాడని, అన్నదాతల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడటం అంటే సీఎంగా ఫెయిల్ అయ్యారనే అర్థమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. రేవంత్‌రెడ్డి, చిల్లర మాటలు తగించి దాణ్యం కొనుగోళ్లపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలన్నారు. బిఆర్ఎస్ పదేండ్లలో కరోనా వచ్చినా, నోట్ల రద్దు అయినా ఏ రోజు కూడా రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కేసిఆర్ ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలులో ఎప్పుడు ఇంత ఆలస్యం జరగలేదని, కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరుతో ఐదు కేసీల ధాన్యం కట్ చేస్తుందని మండిపడ్డారు. పర్వతగిరి మండల ఇంచార్జి చింతల యాదగిరి, మాజీ కార్పొరేట్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పర్వతగిరి సొసైటి అధ్యక్షులు మనోజ్‌కుమార్, చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ జిల్లా రైతు బందు సమితి సభ్యులు చిన్నపాలక శ్రీనివాస్, మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు మాడుగుల రాజు, మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్‌లు ఏర్పుల శ్రీనివాస్, గటిక కొల్లూరు వెంకటేశ్వర్లు, మహేష్, చింతల శ్రీనివాస్, దర్నోజు దేవేందర్, మట్టపల్లి మాధవరావు, డబ్బేట యాలాద్రి, నరేష్, జంగిలి బాబు, మసాని వెంకట్, మహిళా అధ్యక్షురాలు బరిగెల విజయ, రాపాక శేఖర్, రంగు కుమార్, రాపాక మధు, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ప్రజలు,ప్రయణికులు నాలెడ్జి పెంచుకోవాలె,,!!

**ప్రతిభవంతంగా ఎదిగితేనే సమస్యలు పరిస్కరం,**

తాడ్వాయి ప్రభాతవార్త08




ప్రజలు, ప్రయణికులు నాలెడ్జి పెంచుకోవాలని తాడ్వాయి ఎస్సై అన్నారు. మండలకేంద్రమైన తాడ్వాయిలో బస్టాండు ఏరియలో జనరల్ నాలెడ్జి బుక్స్ ని ప్రయణికులు, పిల్లలు, యువతీ యువకులకు పంపిణిచేశారు. ఈసందర్బంగా ఎస్సై శ్రీకాంత్ రెడ్డిమాట్లాడుతు ప్రతీవ్యక్తి కూడ తెలివి తెటలు ప్రతిభ లేకపోవడం మూలంగా భవిష్యత్తును ముందుకు పోలేక కోల్పోవడం జరుగుతుందన్నారు. అందుచేత ప్రజలు ప్రయణికులు ఈ జనరల్ నాలెడ్జి పుస్తకాలను చదివితె మంచి ప్రతిభ వస్తుందన్నారు. పిల్లలు, యువతీ, యువకులు జనరల్ నాలెడ్జిని సమకూర్చు కోవలసిన ఆవస్యకత ఎంతో ఉందన్నారు. కాబట్టి మండలంలోని గ్రామాలలో ఉన్నటువంటి మీపిల్లలను సెలవురోజులను వృథాచేయకుండా ఖాళీసమయం ఉన్నప్పుడు ఈపుస్తకాలను చదువు కోవాలన్నారు.ఏజెన్సీ లోని ప్రాథమిక స్తాయి నుంచి 12 సంవత్సరాల యువకులు జనరల్ నాలెడ్జి పుస్తకాలను చదవాలని కోరారు. బస్టాండు, వివిధ దుకాణాలకు వెల్లిన వాల్లు, ఆటో యజమాణులు, ఈబుక్స్ పంపిణిచేశారు. ఈకకర్యక్రమంలో పోలీసు ఎస్సై, హెడ్స్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ హోంగార్డులు ఉన్నారు.

## జల్ హి అమృత్ శిక్షణకు హాజరైన బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**మెట్రో వాటర్ సప్లై!! సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్ధతుల పరిశీలన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అర్బన్ గవర్నెన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, ఆస్కి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్లో రాష్టంలోని పది మున్సిపల్ కమిషనర్లతో (జల్ హి అమృత్ అటల్ మిషన్ ఫర్ విజువనెన్స్ అండ్ అర్బన్ ఇన్ ట్రాన్స్ఫర్మేషన్) 2.0 క్రింద నిర్వహించిన ఒకరోజు శిక్షణ శిబిరం, కార్యశాలలో జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు.జల్ హి అమృత్ 2.0 లక్ష ్యం, మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగించడం ద్వారా నీటి నిర్వహణను మెరుగుపరచడం, శుద్ధి కర్మాగారాల నిర్వహణకు సమర్థవంతంగా చేయించడం తదితర అంశాలపై శిక్షణలో పాల్గొన్నారు.అనంతరం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధీకరణ పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.వ్యర్థజల పునర్వినియోగ వనరుల కేంద్రం (డబ్ల్యూ ఆర్ ఆర్ సి)ను ఏర్పాటు చేయడానికి మరియు పట్టణ వ్యర్థజల శుద్ధి ప్లాంట్లను (యు డబ్ల్యూ టి పి ఎస్) బలోపేతం చేయడానికి అవసరమైన నైపుణ్యాలపై అవగాహన కలిగించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ యొక్క శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, బయోసాలిడ్ నిర్వహణలోని కొన్ని ఉత్తమ పద్ధతులను బృందానికి క్షేత్రస్థాయి లో పరిచయం చేశారు.అలాగే అమృత్ 2.0 లక్ష్యాలు, ప్రోత్సాహక నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయడం మరియు సమీక్షి ంచడం పై వర్క్ షాప్ లో అవగాహన కలిగించారు.



## మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న డిఆర్డిఓ కౌసల్య దేవి

**వరంగల్ జిల్లా సెర్ప్ ఉద్యోగులను అభినందించిన మంత్రి సీతక్క సీఈవో దివ్య దేవరాజన్**

**బ్యాంకు లింకేజీ లో వరంగల్ జిల్లా బెస్ట్ పెర్ఫార్మెన్స్**

**వరంగల్ జిల్లాకు దక్కిన మరో రాష్ట్రస్థాయి అవార్డు**

వరంగల్ కలెక్టరేట్ మే 8 ప్రభాతవార్త :



మహిళా స్వయం సహాయక బృందాలకు 202425 ఆర్థిక సంవత్సరంలో అత్యధిక రుణాలు ఇప్పించి రాష్టంలోనే వరంగల్ జిల్లాను అగ్రస్థానంలో నిలుపుటకు కృషి చేసినందుకుగాను వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు అమరావతి గురువారం హైదరాబాదులోని బేగంపేట జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ల చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ పురస్కారంను అందుకున్నట్లు డిఆర్డిఓ కౌసల్య దేవి తెలిపారు. ఇటీవల స్త్రీ నిధి లో రాష్టంలోని వరంగల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ అవార్డు సాధించారని, ఇప్పుడు బ్యాంకు లింకేజీ లో కూడా మరో రాష్ట్రస్థాయి అవార్డు పొందుటకు నిరంతరం కృషి చేస్తున్న వరంగల్ జిల్లా సెర్ప్ ఉద్యోగులను ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభినందించారన్నారు. ఈ అవార్డులు రావడానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వివోఏలు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఏపీఎంల కృషి ఫలితమేనని అందుకు వారిని అభినందిస్తూ కృతజ్ఞతలు చేస్తున్నానని డిఆర్డిఓ కౌసల్య దేవి తెలిపారు. ఇదే స్ఫూర్తితో 202526 ఆర్థిక సంవత్సరంలో జిల్లాను అన్ని విభాగాలు అగ్రస్థానంలో ఉంచుటకు ఉద్యోగులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు లింకేజీ డైరెక్టర్ నరసింహారెడ్డి, శ్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి,సెర్ప్ వరంగల్ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, డిపిఎం అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలపల్లకిలో తునికాకు సేక రణ,,!!

**ఈసారి మొడెం పనులకు కాంట్రాక్టర్లు ఎగనామం**

**ఆశాజనకంగా లేని తునికాకు**

**అడవి పనులకు మంగళం పాడిన వైనం,**

**లాభేపేక్ష దిశగా కాంట్రాక్టర్ల వ్యవహారం**

తాడ్వాయిప్రభాతవార్త మే 07



తునికాకు సేకరణ ఆశలపల్లకిలో ఉన్నట్టుగా ఉంది. తాడ్వాయి మండలంలోని అడవిలో తునికాకు సరిగ్గా మొలవలేదు. వర్షాలు ఆనుకూలంగానే కురిశాయి. ఆకుపరగ డానికి అడవిలో ఎరగడి మంటలను పెట్టించాలి ఎండిన ఆకులను కాలబెట్టెస్తె నేలపై చిన్న, చిన్న నేలాకు పెరుగును. కాని అడవులను కాలబెట్టించుటకు అడవిశాఖ అడ్డుపడింది. ఈమంటలతో వేలాది విలువగల చెట్లు కాలిపోతున్నాయని వివిద పత్రికలు ఎలుగెత్తి చాటాయి. రెండోవది తునికి చెట్లను కోమ్మలు నరికెస్తె మళ్లి ఇగురువచ్చి కొత్తకొమ్మలు పెరుగుతాయి ఈపనులు ఈసారి చేయించలేదు. కాంట్రాక్ర్లు తెలివిగా వ్యవహరించడం చేశారు. అదికాస్తబెడిసి కొట్టింది. కొమ్మకొట్టించెందుకు ప్రతీగ్రామానికి గ్రామస్తులకు లేదా కళ్లేదారుగా వ్యవహరించె వ్యక్తికి చెప్పి పదిమందికు కొమ్మకొట్టించమని చెప్పి రూ,20 వేలు కూలిపనులు ఇచ్చేది. ఈసారిమాత్రం ఈపనులకు కాంట్రాక్టర్ ఎగనామం పెట్టాడు. కూలీలకు ఇచ్చేడబ్బులను ఖుచ్చటోపి పెట్టీ డబ్బులను మిగుల్చుకున్నారు. పనులు చేయించలేదు.ఈక్రమంలో తునికి చేట్లకు ఆకుపెరగ లేదు .అడవిపనులకు కాంట్రాక్టర్ మంగళం పాడారు. దబ్బులు మిగిలాయని సంకలు ఎగిరేశారు..



# చదువుతోపాటు కళలు కూడా కీలకమే

**- వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా**

*జనగామ టౌన్, మే 8 (ప్రభాతవార్త) :*




విద్యార్థులు చదువుతో పాటు వివిధ కళల్లో కూడా రాణించేందుకు వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారుయంగ్ ఇండియా వేసవి శిబిరాలను గురువారం గణేష్ వాడ లోని ప్రాథమికొన్నత పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో "యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాల"ను నిర్వహించ తలపెట్టిందని..అందుకనుగుణంగా ఈ రోజు నుండి జిల్లాలో 72 ఉన్నత,9 ప్రాథమికోన్నత పాఠశాలల్లో,15 కేజీబీవీ ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు విద్యార్థులు.. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా వివిధ అంశాల్లో శిక్షణనివ్వనున్నారన్నారు.

**- రోజు 3గం.లు..15 రోజుల శిక్షణ..:**

6నుంచి 17ఏళ్ల లోపు ఉన్న బాల బాలికలకు గురువారం నుండి 25తేదీ వరకు 15రోజులపాటు ఉదయం 8గం.ల నుంచి 11గం.ల వరకు శిక్షణ అందించనున్నారని, ఎంపిక చేసిన పాఠశాల ఆవాస ప్రాంతంలోని అందరు పిల్లలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ శిబిరాల్లో చేరి తర్ఫీదు పొందవచ్చునన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయుడు ప్రతీరోజు ఈ శిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారని తెలిపారు.

**- వివిధ అంశాలపై శిక్షణ..:**

పిల్లల ఆసక్తికనుగుణంగా కుట్లు, అల్లికలు, ఇండోర్‌గేమ్స్, బొమ్మలు తయారు చేయడం, చిత్రలేఖనం, డ్యాన్స్, సంగీతం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడడం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, స్కిట్స్, మైమ్, యాంకరింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్‌గణితం, మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం, కథలు చెప్పడం, రాయడం, చేతిరాత అభివృద్ధి పరచుకోవడం, వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేయడం, సామాజిక సేవ, తెలంగాణ సాంప్రదాయ కళలపై శిక్షణ ఇవ్వనున్నరని, చివరిరోజు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తామన్నారు. శిక్షణకు హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ కూడా ఇస్తారన్నారు. గ్రామాల్లో స్థానికంగా ఉన్న వనరుల దృష్ట్యా ఆయా అంశాలను ఎంపిక చేస్తారన్నారు. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తోందని. అర్హులైన బాలబాలికలు ఈ శిబిరాలకు హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులో జీవన నైపుణ్యాలు పెంపుదల, సొంతంగా ఆలోచించడం,బృంద పనులను అలవాటు చేయడం, అంతర్గత నైపుణ్యా లను వెలికి తీయడం, స్వేచ్ఛ అభ్యసన ప్రక్రియల్లో పాల్గొనడం, ఆరోగ్యకర జీవనం సాగించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,ప్రకృతిని ఆస్వాదించడం, ఉత్పాదకతపై అవగాహన పెంచడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, ఎమ్.ఈ.ఓ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ రూరల్, మే 8 (ప్రభాతవార్త) :*



ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా సజావుగా సాగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జనగామ మండలం పెద్దపహాడ్, గోపరాజుపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమశతం వచ్చిన ధాన్యన్ని ఆలస్యం కాకుండా వెనువెంటనే తూకం వేయించి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అన్ని కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు, రైతులఖాతా వివరాలను ఎలాంటి ఆలస్యం కాకుండ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్‌కు అనుకూలంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ నేత మద్దికాయల ఓంకార్

*నల్లబెల్లి, మే 8, (ప్రభాతవార్త*



అసెంబ్లీ టైగర్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మద్దికాయల ఓంకార్ సామాజిక ఉద్యమనేత అని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అధ్యక్షతన జరిగిన ఓంకార శతజయంతి గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబయ్య మాట్లాడుతూ ఓంకార్ తన జీవితకాలం అంతా బడుగు బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్య పోరాటాలను కొనసాగించాలని ఆయన గుర్తు చేశారు. నాటి ఆ మహనీయుని పోరాట ఫలితమే నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టి కుల గణన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. నేటి యువత ఆ మహనుభావుడు ఆశయాలను అధ్యాయనం చేసి ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ నెల 12న గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో ఓంకార్ స్మారక స్థూపం ప్రాంగణంలో శతజయంతి సభ ఉంటుందని ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దు ఆగయ్య, శ్రీకాంత్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## టీకాలు వేయించి పశువులను కాపాడుకోవాలి

*చెన్నారావుపేట, మే 8, (ప్రభాతవార్త*



వ్యాదులు ప్రబలకముందే ముందస్తుగా టీకాలు వేయించి పశువులను కాపాడుకోవాలని జిల్లా పశువైద్యాధికారి డా.బాలకృష్ణ, రాష్ట్ర వెటర్నరి బయోలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఉపసంచాలకులు డా.విజయ్‌ప్రవీణ్‌లు అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని పశువైద్య శాలలో పశువులకు బుదవారం ఉచిత గాలికుంట్లు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వ్యవసాయంతో పాటు పశుపోషణపైనే ఎక్కువగా ఆదారపడుతారన్నారు. తద్వారా వ్యాదులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వాటితే పాటే పశువులకు గొర్రెలకు, మేకలకు, సరైన బలవర్ధక ఆహారం అందివ్వాలన్నారు. ఎనిమల్ డీసీస్ డయోగ్నస్టిక్స్ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగమణి, స్థానిక పశువైద్యాధికారి మాంజిలాల్, సిబ్బంది యాకుబ్, గోపాలమిత్ర రమేష్, కాంతమ్మ, జ్యోత్స్న, రైతులు హనుమ, కట్టారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చిట్టె మల్లయ్య, నాంపెల్లి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి అధ్యయనోత్సవం

*నల్లబెల్లి, మే 8, (ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కొండా జీడికంటి రామయ్యనగర్‌లో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గురువారం సీతారామ చంద్రస్వామి అధ్యాయనోత్సవం ఘనంగా జరిగింది. వేకువ జాము నుండి దేవాలయ సంప్రోక్షణ మహాగణపతి విశ్వక్సేన ప్రత్యేక పూజలతో పాటు శ్రీసీతారామచంద్రస్వామిలకు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు హనుమాన్ మాలాదారులు పోటెత్తారు. అయోధ్య రామచంద్రమూర్తి అవతారంలో శ్రీరాముడు భక్తులకు దర్శనమిచ్చాడు. పురోహితులు తిరునగిరి సత్యనారాయణస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఆలయ శాశ్వత ధర్మకర్తలు కొండ కృష్ణస్వామి దంపతులతో పాటు మూల విరాట్ దాతలు నీల శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం దంపతులు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగలి మొగిళి, మార్త మార్కండేయ, సామల దేవేందర్, కోటగిరి నారాయణ దంపతులు, హనుమాన్ దీక్ష గురుస్వాములు పప్పు మొగిళి, జక్కుల స్వామి, పెరుమాండ్ల కోటితో పాటు భక్తులు హనుమాన్, మాలాదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నానబోయిన కోమల రాజారాం దంపతులు మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

## చెన్నారావుపేటలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

*చెన్నారావుపేట, మే 8, (ప్రభాతవార్త*

మండల కేంద్రం చెన్నారావుపేటలో ఇందిరమ్మ ఇండ్లకు గురువారం భూమి పూజ చేశారు. ఇటీవలే ప్రభుత్వం గ్రామంలోని అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్థానిక గ్రామపంచాయతీ సమీపంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్‌లు భూమి పూజ చేసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బండి పద్మ, మాజీ ఎంపిటిసి దోని కమలమ్మ, జయేందర్‌రెడ్డి, చెవ్వ వెంకన్న, కుండె పోశాలు, దొంతి చేరాలు, రుద్రమాచారి, మంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

*దుగ్గొండి, మే 8, (ప్రభాతవార్త*

విద్యార్థులు కరాటేతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ అన్నారు. మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో గురువారం వేసవి శిక్షణ శిబిరం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో ముందుండాలన్నారు. ఆటల ద్వారా శారీరక దారుడ్యం పెంపొందిస్తుందని, స్నేహభావం పెరుగుతుందన్నారు. ఆటలతో క్రమశిక్షణ వస్తుందని భవిష్యత్తులో మంచి మార్గాలు చూపిస్తామన్నారు. అనంతరం విద్యార్థులు డ్రాయింగ్, కరాటే కోకో రన్నింగ్, క్యారమ్, కబడ్డీ ఆటలను నిర్వహించారు. యోగాసనాలు, ఏకాగ్రత కోసం ధ్యానం చేయడం మెడిటేషన్ విద్యార్థులకు శిక్షణలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, మే 8, (ప్రభాతవార్త*

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. తండాకు చెందిన గుగులోతు బల్లు అనే వృద్దుడు అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోవిందునాయక్, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, మండల నర్సింహరాములు, కోనాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు కల్లెపు రాజశేఖర్‌గౌడ్, లావుడ్య తిరుపతి, భద్రు, నిమ్మ తదితరులు ఉన్నారు.

# వీరభద్రున్ని దర్శించుకున్న మంత్రి పొన్నం

**పేదల్లో నిరుపేదలకు ఇంద్రమ్మ ఇల్లు**

**అవినీతికి పాల్పడితే**

**నేనే కేసు పెడతా**

**10 ఏళ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా**

**ఇవ్వని ఘనత బీఆర్ఎస్‌ది**

భీమదేవరపల్లి మే 8 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని జన్మదిన రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ అర్చకుల వేదమంత్రాలతో వీరభద్రుని ఆలయ చుట్టూ ప్రదక్షణ చేసి ప్రత్యేక పూజలతో పాటు ఆయుష్ హోమం పూజలు చేసిన అనంతరం ఆలయ కమ్యూనిటీ హాల్లో కేక్ కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇళ్ల పథకాన్ని హుస్నాబాద్ పట్టణంలో తప్ప ఏలకుతుర్తి ,భీమదేవరపల్లి, అక్కన్నపేట్ మండలాల్లో ఒక్క ఇల్లు కూడా పథకం పేదలకు అమలు చేయకుండా నిరక్ష ్యం వహించిన ఘనత బిఆర్ఎస్ దేనిని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలో ప్రతి పేదవాడికి ఇంద్రమ్మ ఇల్లు, రేషన్ కార్డు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు లాంటి పథకాలను ఎన్ని అడ్డంకు వచ్చిన అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళను అర్హుల్లో అర్హులకు పేదల్లో నిరుపేదలకు రాజకీయ ఆతీతంగా రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లో ఎవరైనా అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నేనే పెడతానని హెచ్చరించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులో కొత్త వ్యక్తిని చేర్చడంలో పేదలను ఇబ్బంది పెట్టిందని మా ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తున్నవని సిద్దిపేట జిల్లాలో 45 వేల రేషన్ కార్డులు కొత్తవి అందజేస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు స్థానిక నాయకులు పారదర్శకంగా గౌరవంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు పథకం వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి కొలుగూరి రాజు ఆదరి రవీందర్, ఊస కోయిల ప్రకాష్ మాడుగుల ఏజ్రా యాటపోలు శ్రీనివాస్ పూదరి రవీందర్ దస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్ మడిపల్లి ఆనందం గజ్జల సురేష్ గజ్జల రమేష్ మీసం మహేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ చిట్కూరి అనిల్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప ప్రధాన కార్యదర్శి సుహాసిని ఉపాధ్యక్షురాలు బొక్కల స్రవంతి అన్నపూర్ణ కళావతి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు




## కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని, మేయర్ సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 30 వ డివిజన్ పరిధిలోని కాకతీయ జువలాజికల్ పార్క్ లోపల రూ. కోటి రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణం మరియు బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు గురువారం వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారితో కలిసి శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ మామిళ్ల రాజు, శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన జూ పార్క్ సందర్శన కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుడదని ప్రత్యేక దృష్టితో నిధులను కేటాయించామని అన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి పనులను పూర్తి చేసి అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రానున్న రోజుల్లో జూ పార్క్ అభివృద్ధి మరియు మోళిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 30 డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్ , 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు చేసిన చిన్నారులు

భీమదేవరపల్లి మే 8 ప్రభాతవార్త:



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో అనారోగ్యంతో మృతి చెందిన తండ్రి అంత్యక్రియలు చిన్నారులు చేశారు. గురువారం రోజున ముల్కనూర్ ముదిరాజ్ కాలనీకి చెందిన సాంబరాజు గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ ఒక కాలు కోల్పోయి తీవ్ర అనారోగ్యానికి గురై ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు. గుంటూరు పేద కుటుంబానికి చెందిన కావడంతో ఇద్దరు కూతుళ్ల శ్రీ వర్షిని( 11) అక్షి త (9) అంత్యక్రియలు చేశారు. ఈ పేద కుటుంబాన్నిపలువురు దాతలు సామాజిక సేవ నాయకులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## మావోయిస్టుల దాడిలో మరణించిన కానిస్టేబుల్ లకు నివాళులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



తెలంగాణ ఛత్తీస్ ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మైన్స్ పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్స్ శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ ల పార్థివ దేహాల పై హన్మకొండ లోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ( సీతక్క)... నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్ధన్న పేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు డి జీ పి జితేందర్ గ్రేహౌండ్ ఐ జీ స్టీఫెన్ రవీంద్ర, నగర పోలీస్ కమిషనర్ మన్ ప్రీత్ సింగ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి జన్మదిన వేడుకలు ఉపాధి కూలీలు అన్నదానం చేసిన కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి మే 8 ప్రభాతవార్త:



మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూర్ లో మంత్రి జన్మదిన వేడుకలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు. గురువారం రోజున సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలుగూరి రాజు ఆదరి రవి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు మంత్రి పోన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేస్తా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. డబ్బా శంకర్ మడిపల్లిసదానందం గజ్జల సురేష్ మీసం మహేష్ దస్తరి కిషోర్ కాలేరు శ్రావణ్ ఇట్టవేణి నాగరాజు తకిల్ పాషా బొల్లంపల్లి ప్రకాష్ గుడికందుల రాజు పోగుల శ్రీకాంత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్లు పనితీరు మెరుగుపర్చుకోవాలి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

కంప్యూటర్ ఆపరేటర్లు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో వారి పనితీరు, ఏమైనా సమస్యలు తదితర అంశాలపై మేయర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియాలోని అన్ని సెక్షన్లలో విధులు నిర్వర్తిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు ఎప్పటికపుడు కొత్త సాఫ్ట్వేర్, సాంకేతికతను అందిపుచ్చుకుని, దానికనుగుణంగా పనితనంలో ప్రతిభ కనబరచాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్కు ఏ సెక్షన్ కేటాయించిన ఆ సెక్షన్ విధులు అంకిత భావంతో నిర్వర్తించేలా సిద్ధంగా ఉండాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో ఐటీ మేనేజర్



## కారుణ్య నియామక ఉత్తర్వులు అందచేత

ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :

కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం. విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో స్టోర్ కీపర్‌గా పని చేసిన ఉద్యోగి నెర్మెట్ట అయిలయ్య గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదిన అకాల మరణం చెందటంతో కారుణ్య నియామకం లో భాగంగా నెర్మెట్ట అయిలయ్య సతీమణి గోవిందు స్వప్న కుమారిని కామాటిగా నియమిస్తూ, నూతనంగా ప్రారంభించిన కె హబ్‌లో పోస్టింగ్ ఇచ్చారు.



## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పోలీస్

భీమదేవరపల్లి మే 8 ప్రభాతవార్త:



మంత్రి పోన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు పోలీస్ సిబ్బంది తెలిపారు. గురువారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ వీరభద్రుని దర్శించుకున్న అనంతరం ఎల్కతుర్తిసీఐ పులి రమేష్ తో పాటు ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ ముల్కనూర్ ఎస్సై సాయిబాబు వంగర ఎస్సై దివ్య పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# జనగామ వార్త

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

యువత మాదక ద్రవ్యాల మాయలో పడకుండా బంగారు భవిష్యత్‌కి బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్తి అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన మీద గ్రామస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, అటెండర్స్, మహిళా ఉద్యోగినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలందరూ గ్రామాలలో



పురుషులు, యువతీ యువకులు మత్తుమందుకు, ఆల్కాహాల్‌కి, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండే విధంగా అవగాహన కలిగించాలన్నారు. మాదకద్రవ్యాల వాడకంవల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించాలన్నారు. మన జిల్లా మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏర్పడేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం కంచి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అటెండర్స్‌కి, ఆశా కార్యకర్తలకి, పారిశుద్ధ్య కార్మికులకి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీమహిళ కుటుంబంలో, సమాజంలో కీలకపాత్రను పోషిస్తుందన్నారు. అమ్మ సేవలను వెలకట్టలేమని, అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డీడబ్ల్యుఓ ఫ్లోరెన్స్, డీఆర్‌డీఓ వసంత డీపీఓ స్వరూప తిరుమల బ్యాంక్ చైర్మన్, కంచి వెల్ఫేర్ సొసైటీ పరమేశ్వరశర్మ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపొందించేందుకే శిక్షణ తరగతులు

*లింగాలఘణపురం, మే 8 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలం నవాబుపేట ప్రభుత్వ హైస్కూల్‌లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ఇతర కల్చరల్(డాన్స్) తరగతులను గురువారం ప్రారంభించినట్లు తాజామాజీ ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఈ వేసవి కాలంలో విద్యార్థుల సమయాన్ని వృధా చేయకుండా స్పోకెన్ ఇంగ్లీష్ ఇతర కల్చర్(డాన్స్) కార్యక్రమాల్లో విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో ఈ తరగతులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు నోటు పుస్తకాలు స్నాక్స్ అందిస్తూ విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ తరగతిలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సిద్దిలక్ష్మీ, రావుల సదానందం, రంపే ఉపేందర్, టీచర్లు శ్రావణి, రాకేష్ పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

*రఘునాథపల్లి, మే 8 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా గురువారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వై.కుమార్ గౌడ్, మండల కొ ఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనేముంతల యాకస్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, జిల్లా యువజన నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్, మర్కాల మహేందర్, ఏడ్ల బాలరాజు, బాల్నే పరశురాములు, ముప్పిడిసాంబ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకోండి

*నర్మెట, మే 8 ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. మండల కేంద్రంతోపాటు వెల్దండ హనుమంతపురం మచ్చుపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన క్యాంపులను గురువారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. వేసవి సెలవులను పురస్కరించుకుని ఐదు నుండి 18 సంవత్సరంల విద్యార్థిని విద్యార్థులకు ఐక్యూజికే ఇండోర్ గేమ్స్‌తో పాటు వివిధ అంశాలపై ఉదయం 8నుండి 11గంటల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహింపబడతాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అంజిరెడ్డి, సామ్యూల్, ఆనంద్, యాదగిరి, ఏపిసి చైర్ పర్సన్ బైరగోని మంజుల, ఉపాధ్యాయులు విజయ, మాధవి, వంగ రవి వాలంటీర్లు రామ మాధవి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యలు రావద్దని, ప్రతీ ఇంటికి తాగునీటి సరఫర సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండలాల వారీగా వివిధ శాఖల అధికారులు తాగునీటి సరఫరాపైన ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకున్నారని యాక్షన్ ప్లాన్ గురించి గురువారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏ ఒక్క గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా సంబంధిత శాఖల అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా ఎలాంటి తాగునీటి వనరులు ఉన్నాయి? అందులో నీటి నిల్వలు ఎంత మేరకు ఉన్నాయని, వేసవి కాలం అంతా అవి సరిపోతాయా, ఒకవేళ సరిపోక పోతే తీసుకోవాలిసిన ప్రత్యామ్నాయ చర్యల గురించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ మున్సిపాలిటీ అధికారులతో క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఎక్కడైనా మోటార్, పైపులు రిపేర్‌లువస్తే తనదృష్టికి తీసుక వచ్చి మరమ్మత్తు పనులను చేయించాలన్నారు. పలానా దగ్గర తాగునీటి సమస్య ఏర్పడింది అని తెలియగానే వెంటనే సంబంధితశాఖ అధికారి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి ఆసమస్యను తీర్చి ప్రజలకు తాగునీటిని అందించాలన్నారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ బృణహత్యలు నేరం

**- రూ.50వేలు జరిమానా ఐదేళ్ల జైలుశిక్ష**

**- డాక్టర్ ఉదయ్‌కిరణ్**

*నర్మెట, మే 8 ప్రభాతవార్త :*



లింగ నిర్ధారణ భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని అలాంటి చర్యలకు పాల్పడిన వారికి రూ.50వేలు జరిమానా, ఐదేళ్లు జైలు శిక్ష ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కిరణ్ అన్నారు. ఉమ్మడి మండలాల పరిధిలో గత ఏడాది సెప్టెంబర్ నుండి డిసెంబర్ కాలంలో ఐదు గర్భిణీలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సమీప స్కానింగ్ కేంద్రాలలో స్కానింగ్ నిర్వహించుకుని భ్రూణహత్యలు అబార్షన్లకు పాల్పడినట్లు దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహకరించడం సైతం నేరమని, పిసిపి ఎన్డిటి 1994 చట్టరీత్యా శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆడభ్రూణ హత్యలను నిరోధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజలు సహకరించాలని కోరారు. వైద్యులు ఆర్ఎంపీలు స్కానింగ్ సెంటర్ యజమానులు విషయాలను గమనించాలని సూచించారు.

## అవగాహన సదస్సులకు సర్వేయర్ల నుండి దరఖాస్తుల ఆహ్వానం

*చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త*

భూభారతి చట్టంపై అవగాహన సదస్సులకు అర్హులైన సర్వేయర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించుటకు సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 26 నుండి జులై 26 వరకు 50 రోజులు సదస్సులు ఉంటాయన్నారు. ఇందుకోసం ఆసక్తి కలిగిన అర్హులైన సర్వేయర్లు ఈ నెల 17 వరకు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ, మే 8 ప్రభాతవార్త :*

తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వేశిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

**- అభ్యర్థుల అర్హతలు..:** ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60శాతం మార్కులతోఐటీఐ (డ్రాఫ్ట్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్)బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఉండాలన్నారు.

**- దరఖాస్తు విధానం..:** దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025, మే 5 నుండి మే 17వరకు మీసేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ.100/ చెల్లించి పొందవచ్చు. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే).



**-ఫీజు వివరాలు..:** ఓ సి అభ్యర్థులకు రూ.10వేలు, బీసీ అభ్యర్థులకు రూ.5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2,500 ఉంటుందని, లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని, అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్‌ని సద్వినియోగ పరచుకోవాలని ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో తెలంగాణ ఉన్నత విద్య మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కల్పించే దోస్త్(డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) జిల్లా స్థాయి హెల్ప్‌లైన్ సెంటర్‌ను గురువారం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే ప్రవేశాలకు వచ్చి సహాయ కేంద్రంలో పరిష్కారం పొందగలరని, కళాశాల సహాయక కేంద్రంలో పరిష్కారం పొందగలరని, కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని, డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ




కొరకు మే 3వ తేది నుండి రిజిస్ట్రేషన్ ప్రారంభం అయ్యాయని, ప్రవేశాల ప్రక్రియ మూడు విడతలో జరుగుతుందని జూన్ 30వ తేది నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబర్‌కు అనుసంధానం అయి ఉండాలని దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదవ తరగతి మెమో ఇంటర్ రెండవ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్, కుల దృశీకరణ పత్రం ఆదాయ దృవీకరణ పత్రం, 3వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సమన్వయ కర్త డా.పూర్ణచందర్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకాడమీ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, అడ్మిషన్ ఇంచార్జి డా.యం.సోమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్, ఎస్.కమలాకర్, రహీముద్దీన్, డా.రాంబాబు, డా.భద్రు, డా.రాజీరు పాల్గొన్నారు.

## ఉత్తరాషాడ నక్షత్రంలో అయ్యఅభిషేకాలు

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్త ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్రం పురస్కరించుకొని అయ్యప్పకి ఘనంగా అభిషేకం, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ తొలిసారిగా 2025 సంవత్సరంలో ఐదవ మాసం ఉత్తరాషాడ నక్షత్రం అయ్యప్ప జన్మ నక్షత్రంగా భావించుకొని భక్తులు కుటుంబ సమేతంగా 11వేల రూపాయల ఖర్చుతో అభిషేకంలో పాల్గొనడం చాలా ఆనందకరంగా భావిస్తూ దాత తమ గోత్రనామాలచే అర్చనలో భాగంగా ఆలయం నుండి నూతన వస్త్రాలు స్వీకరించి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి భక్తులు కరచాల ద్వనుల శరణు ఘోష నాట్యంతో స్వామిని అదిష్టానం చేయగా పంచామృతం వివిధ రకాల పండ్లు చక్కెర ఆవుపాలు, తేనె బెల్లలతో అభిషేకం చేస్తూ నూతన వస్త్రంతో పుష్పాలు అలంకరణ చేయగా 18 జ్యోతులతో స్వామివారికి నైవేద్యం స్వీకరింప చేయగా భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. పబ్బా శ్రీనివాస్ సృజన, శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, సైఫా సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, గుప్తా బండారుపల్లి చెంచారావు, చెకిలం కృష్ణమూర్తి, పాలకుర్తి శ్రీనివాస్, దొడ్డ వేణు, మనోహర్, మల్యాల రాజు, ప్రవీణ్, స్వాతిక్, కార్తికేయ లక్ష్మినారాయణ, సాంబలక్ష్మి ప్రతాపని శ్రీకాంత్, జిజుల సాగర్, భూపతి లక్ష్మీనారాయణ, భూపతి రాజశేఖర్ శింగిరికొండ వేణుగోపాల్ పాల్గొన్నారు.



## ఆయిల్ పంపు సాగుపై అవగాహన

నల్లబెల్లి, మే 8, ప్రభాతవార్త



అయిల్ పంపు తోట సాగు మెలకువులపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఉద్యానవన శాఖ అధికారి అల్లకొండ జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు కులగాని రామారావు ఆయిల్ పంపుతోటను వివిధ గ్రామాల రైతులతో సందర్శించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆయిల్ పంపు తోటలో సాగులో తీసుకోవాలసిన జాగ్రత్తలు అంతర్ పంటగా జనుము నాటడం వలన కలిగే లాభాలు ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గెలల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిందు సేద్యం విధానం ద్వారా చెట్లు అమర్చడం నీటిని పెట్టే విధానం గురించి రైతుల సమస్యలను తీసుకొని పరిష్కరించే మార్గాలను సూచించారు. త్వరలో అయిల్‌పంప్ పంటకు సంబంధించిన గేలలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఆయిల్ పంపు సాగులో అధిక దిగుబడులు వస్తాయని పని తక్కువ ఆర్థిక ఫలితం ఎక్కువ ఉంటుందని ఆమె రైతులకు గుర్తు చేశారు. ఫీల్డ్ అధికారికి వి.కరుణాకర్ బిందు సేద్యం, ప్రతినిధి చిరంజీవి, రైతులు వీరారెడ్డి, లింగారెడ్డి, ముత్తిరెడ్డి, ప్రభాకర్, పెంతల వీరారెడ్డి, గోపు రాజన్న, విజయరెడ్డి, శంకరయ్య, కొనుకటి సాంబయ్య, వీర గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై పొ.సూరెపల్లి సుజాత పోస్టు దుర్మార్గం

**-బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి**

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియాలో ప్రొఫేసర్ సూరెపల్లి సుజాత చేసిన పోస్టు దుర్మార్గం అని సుజాత తీరును బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుజాతలాంటి కొంత మంది అర్బన్ నక్సల్ దేశ సమగ్రతకు భంగం కలిగించేలా మాట్లాడుతున్నారని వీరి మాటలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, 26మంది మహిళల సిందూరాన్ని తుడిచేసి నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందంచలేదన్నారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా సైనిక చర్యలకు సంఘీభావం



తెలిపింది. కానీ రాష్ట్ర విద్యా కమిషన్ సుభ్యురాలిగా ఉంటూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా అన్ని ప్రశ్నించారు. సీఎం నియమించిన వ్యక్తే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. సీఎం వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాల్సిందే అని సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఒక మహిళగా ఉండి మహిళల చేత నిర్వహించబడిన ఆపరేషన్ సిందూర్‌ను ఎగతాళి చేయడం దుర్మార్గమన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్‌సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రం సరిత, బిజెవైఎం జిలాన ఉపాధ్యక్షుడు కొంకీస విఘ్నేష్‌గౌడ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు విసయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కమిషనర్‌గ భాస్కర్

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌గా కే.భాస్కర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం నర్సంపేట కమీషనర్‌గా పనిచేసిన ఈసంపెల్లి జోనా గ్రేటర్ వరంగల్‌కు బదిలీ కాగా పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం ఎంపివోగా విధులు నిర్వహిస్తున్న కే.భాస్కర్ నర్సంపేటకు బదిలీ కాగా కమీషనర్ జోనా భాస్కర్‌కు బాధ్యతలు అప్పచెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నర్సంపేట, మే 8, ప్రభాతవార్త



మే 20వ తేదిన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవిలు అన్నారు. గురువారం రైతు వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు సిఐటి జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 20న కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునిచ్చినట్లు, కేంద్రంలోని బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలభిస్తున్నదని ప్రజలను మత ముస్కులో ముంచి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, వెంటనే లేబర్ కోడ్‌లకు విమర్శించుకోవాలని లేనిచే ప్రభుత్వము ప్రజా ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయం ఈ రోజు దేశంలో తీవ్ర సంక్షేభంలో కూరుకుపోయిందని నేడు యువత నష్టాల్లో ఉన్న వ్యవసాయం చేయడానికి ముందుకు రావడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ప్రజా సంఘాల జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి, మంజుల, సాయిలు, హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

నెక్కొండ, మే 8, ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష విధించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు. తన సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా నెక్కొండ బ్రిడ్జి సమీపంలో పరిమ్ రంజిత్ అనే వ్యక్తి యొక్క అధిక మోతాదులో మధ్యం సేవించి వాహనాన్ని నడుపుతున్నట్లు తనిఖీలో తేలిందన్నారు. ఇట్టి వ్యక్తిని నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ముందు సీడీపీ పీసీ టీ.రమేష్ రమేష్ హాజరు పరచగా అతనికి మూడు రోజుల సాదారణ జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. వాహన చోదకులు మధ్యం సేవించి వాహనాలు నడుపకూడదని తప్పని సరిగా అయిన వాహన పత్రాలు కలిగి ఉండి హెల్మెట్ ధరించాలని తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి




కోల్ బెల్ట్, మే 08, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఈ నెల 20న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణసింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య కోరారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశమును ఉద్దేశించి టి ఎస్ యు ఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కొన్ని కార్మిక సంఘాలు



వ్యవహరించటం అన్యాయ మైందన్నారు. లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని, కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని తదితర 17 డిమాండ్లతో 20న సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఎస్ యు ఎస్ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, నీరటి రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మ రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద రెడ్డి, నామల శ్రీనివాస్,చంద్రశేఖర్, రాళ్ల బండి బాపు, జయశంకర్, ఎండి సాజిత్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా రాజు

భూపాలపల్లి రూరల్, మే08, ప్రభాతవార్త



భూపాలపల్లి రూరల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా పంబపూర్ గ్రామానికి చెందిన పులిగుజ రాజు ను ఎన్నిక చేయడం జరిగింది. గురువారం భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భూపాలపల్లి రూరల్ మండలం పంబపూర్ కి చెందిన పులిగుజ్జ రాజును బిజెపి భూపాలపల్లి రూరల్ అధ్యక్షుడుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పురుగుజ రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పెద్దలు రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమోళి గౌడ్, కన్నం యుగదీశ్వర్, బట్టు రవి, జిల్లా నాయకులు దొంగల రాజేందర్, కంబాల రాజయ్య, విప్లవ కుమార్రెడ్డి, శివనాత్రి వేణు, వంశీ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు

## యూనియన్ బలోపేతం పై దృష్టి సారించాలి

కోల్ బెల్ట్, మే 08, ప్రభాతవార్త



హైదరాబాదులోని ఐ ఎన్ టి యు సి భవన్ లో గురువారం జరిగిన కమిటీ కోర్ కమిటీ సమావేశంకు ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగినది. కోర్ కమిటీలో పలు సమస్యల గురించి చర్చించారు.సింగరేణి సంస్థలో ఐటీ పార్కు, సిమెంట్ ఫ్యాక్టరీ, అనుబంధ పరిశ్రమలు నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కోరడం జరిగిందన్నారు. సింగరేణి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ, ప్రైవేట్ బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని,ఐటీ రిటర్న్లు, సొంత ఇంటి పథకం పై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి కలవడం జరిగిందన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం కోసం ప్రణాళికల రూపొందించుకోవాలని తీర్మానం చేశారు. యూనియన్ ను పిట్ స్థాయి నుండి కేంద్ర కమిటీ వరకు బలోపేతం చేయడం కోసం కార్యాచరణ రూపొందించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంచే మే ఒకటవ తేదీన జరిగిన శ్రమశక్తి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో, సింగరేణి తరపున ఎన్నిక అయినటువంటి ఉద్యోగులను సన్మానించడం జరిగింది.సింగరేణిలో 35 నుండి 40 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి సుమారు 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు భూపాలపల్లి బ్రాంచ్ ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నుండి, కోర్ కమిటీ సభ్యులు, జనరల్ సెక్రెటరీ పసునూటి రాజేందర్, ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## నాలుగు సెల్ ఫోన్ ల అప్పగింత

చిట్యాల, మే 8 ప్రభాతవార్త:



పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను బాధితులకు ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా గురువారం అందించారు. భూపాలపల్లికి చెందిన మేడిపల్లి కుమార్, నేరేడుపల్లికి చెందిన తుపాకుల రాజేందర్, చిట్యాల కు చెందిన అవినాష్, గుండా తిరుపతి లు ఇటీవల తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ట్రైనీ ఎస్సై హేమాతో కలిసి కానిస్టేబుల్ లాల్ సింగ్ సి ఈ ఐ ఆర్ యాప్ తో సెల్ ఫోన్ లను గుర్తించారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సేకరించి ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఇందుకు సహకరించిన పోలీస్ సిబ్బందిని ఎస్సై అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వేసవికాలంలో ఇంట్లో ఉన్న పిల్లలను బావుల్లోకి ఈతకు పంపరాదని తెలిపా రు.

## అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు

### ఎస్సై శ్రావణ్ కుమార్

చిట్యాల, మే 8 ప్రభాతవార్త:



ఏ లాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. ఈ మేర కు ఏ లాంటి అనుమతి పత్రాలు లేకుండా చలి వాగు నుండి అక్రమంగా మండలంలో నీ అందుకు తండా గ్రామానికి చెందిన కాసాని రవి ఇసుక ట్రాక్టర్ ను ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నా రు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, మే,8 ప్రభాతవా ర్త :



మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవదాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దేవదాస్ దశదిన కర్మ గురువారం నిర్వహించగా , మృతుడి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్టికే రవీందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, యూత్ మండలాధ్యక్షుడు ఆ ల్ల కొండ కుమార్,, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్

చిట్యాల, మే 8 ప్రభాతవార్త :



చిట్యాల బిజెపి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బుర్ర వెంకటేష్ గౌడ్ రెండవసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి లు నియామక పత్రాన్ని అందజేశారు. వెంకటేష్ గౌడ్ విద్యార్థుల సమస్యలపై ఏబీవీపీ లో కీలకంగా పని చేశారు. అనంతరం వివిధ హోదాల్లో పనిచేసి పార్టీలు క్రియాశీలకంగా వ్యవహరించారు. గతంలో మండల అధ్యక్షుడిగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర జిల్లా పార్టీ అధిష్టానం రెండవసారి వెంకటేష్ గౌడు ను మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర, జిల్లా , మండల నాయకులకు వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మెడికల్ విభాగంలో ఇంటర్నల్ వారికి అవకాశం కల్పించాలి

కోల్ బెల్ట్, మే 08, ప్రభాతవార్త

సింగరేణిలోని మెడికల్ విభాగంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న బదిలీ వర్కర్ లకు ఇంటర్నల్ లో అవకాశం ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి డిమాండ్ చేశారు. సింగరేణిలోని మెడికల్ విభాగాలలో కొంతమంది ఎంబీబీఎస్ పారామెడికల్ విభాగాలలో విద్యను అభ్యసించిన వారు బదిలీ వర్కర్లుగా పని చేయడం జరుగుతుందన్నారు. వారందరికీ సూటబుల్ జాబ్ మెడికల్ విభాగంలో ఇవ్వాలని కోరారు. ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సెంట్రల్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ఎంవి రావు బ్రాంచి కార్యదర్శి మండల శ్రీనివాస్, ఒరం లక్ష్మణ్, నాయకులుకాపు శ్రీను, కుమ్మరి శ్రీను, భద్రయ్య , జనగాం రాజమల్లు పాల్గొన్నారు.

## కేటీకే5 ఇన్క్లైన్లో మహిళా విశ్రాంతి గదుల ప్రారంభోత్సవం

కోల్ బెల్ట్, మే 07, ప్రభాతవార్త

కేటీకే5 ఇన్క్లైన్ లో మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గదులను ప్రారంభించారు. ప్రస్తుతం కేటీకే5 ఇన్క్లైన్ లో మహిళలు మొత్తం35 ఉన్నారని వారిలో ఆధికారినిలు 7 , సూపర్ వైజర్స్ 6, టెక్నీషియన్స్ 7, జనరల్ మజ్దూర్ !!బద్లీ వర్కర్13 ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో భూగర్భ గనులలో కేటికే 5 ఇన్క్లైన్ లో మహిళా ఉద్యోగుల తో 3 సీమ్లోని ఎస్ఎస్15 డిస్ట్రిక్ట్ ను మొదటి షిఫ్టులో నడిపేలా ప్రణాళిక రూపొందించబడింది అని, ఇందులో మహిళా కార్మికుల భాగస్వామ్యం పెరిగే దృష్ట్యా, వారి సౌకర్యార్థం ప్రత్యేకంగా మహిళా విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం జరిగింది అని, మహిళా ఉద్యోగుల శ్రేయస్సు, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ గదులు వారి ఉద్యోగ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షి తంగా మార్చడంలో సహాయపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఎస్. కవీంద్ర , కేటీకే1 గ్రూప్ ఏజెంట్ జె. వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ మారుతి, గని మేనేజర్ జకీర్ హుస్సేన్, ఇతర అధికారులు, గుర్తింపు సంఘ పిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, ప్రాతినిథ్య సంఘ పిట్ సెక్రెటరీ చుంచుల గట్టు రాజు తదితరులు హాజరయ్యారు.



మహబూబాబాద్ వార్త

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):* తెలంగాణ అకాడమి ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీసేవా కేంద్రాలలో లైసెన్స్ సర్వేశిక్షణ కార్యక్రమానికి ధరఖాస్తు చేయవచ్చున్నారు. ఎంపిక అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50పనిదినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఇంటర్మీడియెట్ అర్హతతో



పాటు, ఐటిఐ సివిల్ విభాగంలో డ్రాఫ్ట్‌మెన్, డిప్లొమా,బి.టెక్ ఇతర సమాన అర్హత కలిగి ఉండాలన్నారు. ఈ నెల 17లోగ మీసేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## భారత సైన్యానికి నా సెల్యూట్

*బయ్యారం,మే8,(ప్రభాతవార్త):*



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మిస్సైళ్లతో మెరుపుదాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై బయ్యారం మండల బిజెపి నాయకులు తుమ్మల శ్రీనివాస్ స్పందిస్తూ పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిభిరాలపై మెరుపు దాడులు చేసిన భారత సైన్యానికి సెల్యూట్ చేస్తున్నానని పెర్కొన్నారు. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే ప్రక్రియలో వారికి మరింత బలం చేకూరాలని ప్రతి ఒక్కరం భారత సైన్యానికి అండగా ఉండామన్నారు. భారత భూభాగంలో ఉగ్రవాదానికి స్థానం లేదన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ ఉన్నతంగా నిలుస్తుందని మన ఐక్యత బలంతో మన సైనికుల ధైర్యంతో ప్రతిస్పందిస్తారని అన్నారు. భారత సైన్యాన్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉందని వారికి వెన్నుదన్నుగా నిలబడతామన్నారు.

## జాగ్రత్తలతోనే వ్యాదులు దూరం

*మరిపెడ,మే8,(ప్రభాతవార్త):*




ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లైతే అన్ని వ్యాదుల నుండి ఉపశమనం పొందవచ్చని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. గురువారం స్థానిక పిహెచ్‌సిలో ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంలో ఆరోగ్యసిబ్బందితో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రరక్తకణాలలో ఉండే హిమోగ్లోబిన్‌ను శరీరానికి తగినంతగా ఉత్పత్తి చేయనప్పుడు ఏర్పడే వ్యాది తలసేమియా అన్నారు. హిమోగ్లోబిన్ రక్తంలోని రక్తంలోని ఆక్సిజన్‌ను శరీరంలోని వివిధ భాగాలకు తీసుకువెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆల్ఫా, బీటా అనే రెండు ప్రొటీన్లతో ఏర్పడుతుందని తెలిపారు. తలసేమియా వ్యాది గ్రస్తుల్లో ఎముక మజ్జ శరీరానికి కావాల్సిన హిమోగ్లోబిన్, ఎర్రరక్త కణాలకు తగినంత ఆక్సిజన్ అందదన్నారు. తలసేమియా ఎక్కువగా రెండు సంవత్సరాలలోపు వారిలో ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. శరీరంలో ఎర్రరక్తకణాలు, హిమోగ్లోబిన్ ఉండాల్సిన మోతాదులో లేనప్పుడు తలసేమియాతో పాటు రక్తహీనత సమస్య కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్‌వైజర్‌లు కృష్ణ, ఆచార్యులు, ఏఎన్ఎం సరళ, నర్సబాయి, ఝాన్సీ, శ్రీదేవి, నాగమణి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాదిపై అవగాహన కల్పించాలి

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*



క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది తలసేమియా వ్యాది గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రుసెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించగా జిజిహెచ్ డాక్టర్ శ్రీనివాస్‌తో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 167మంది చిన్నారులు తలసేమియా వ్యాదితో బాధపడుతున్నారన్నారు. ఇది జన్యుసంబంధ వ్యాది అని వ్యాదితో బాధపడుతున్న వారు, కుటుంబ సభ్యులు జన్యు పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే మేనరిక వివాహాలు కూడా సరికాదన్నారు. వీరికి తరచుగా రక్తమార్పిడి అవసరం ఉంటుందన్నారు. నెలల వయస్సులోనే ఈ వ్యాది లక్షణాలను మనం గుర్తించవచ్చని వీరిలో ఎదుగుదల సరిగా ఉండదని నీరసంగా ఉంటారని తొందరగా అనారోగ్య భారిన పడుతారన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ వీరికి ప్రతి రెండు,మూడు వారాలకు ఒకసారి రక్తమార్పిడి అవసరం ఉంటుందని తలసేమియా వ్యాదితో బాధపడుతున్న కుటుంబ సభ్యులు వివాహం చేసుకోవాలనుకున్నప్పుడు, తలసేమియా స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ అనిత, జిల్లా డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టీహబ్, పాలియేటివ్ కేర్, డిఈఐసిఎస్ సిబ్బంది, టిహబ్ మేనేజర్ అనురాధ, హెచ్ఈఓ కెఎల్ఎన్ స్వామి, రామకృష్ణ, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, సత్యనారాయణ, సూపర్‌వైజర్ బ్రహ్మచారి, ల్యాబ్ టెక్నిషియన్‌లు ఏఎన్ఎంలు, ఆశాలు, ఫిజియో థెరపిస్టులు, డిఐఈసి మేనేజర్ విజ్ఞేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వెజ్,నాన్‌వెజ్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభిస్తాం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే8,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్‌వెజ్‌మార్కెట్‌ను అతి త్వరలో ప్రారంభిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలో ఉన్న కూరగాయల సమీకృత మార్కెట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయాలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితర నిత్యావసర వస్తువులు అన్ని ఒకేచోట అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. రద్దీని తగ్గించేందుకు మార్కెట్‌కు వచ్చే వారికి ట్రాఫిక్ తదితర సమస్య లేకుండా అవకాశం ఉన్న అన్ని వైపుల రోడ్డు అనుసందానం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట డిఈ ఉపేందర్, జిల్లా, పట్టణ నాయకులు, అధికారులు ఉన్నారు.

## పూలె రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మానుకోటలోనే కొనసాగించాలి

**-ఎమ్మెల్యేకు వినతి**

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):* జిల్లాలోని మహత్మజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలను మహబూబాబాద్ జిల్లాలోనే కొనసాగించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్‌గౌడ్ కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు 2023-24లోనే మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాల రావడం జరిగిందని సరైన భవనాలు లేవనే నేపంతో హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం సోమిడిలో ఈ కళాశాల కొనసాగుతుందన్నారు. జిల్లాలో బిసి నిరుపేద మహిళ విద్యార్థినిలు అక్కడకు వెళ్లలేక చదువుకు దూరం అవుతున్నారన్నారు. అట్టి కళాశాలను మహబూబాబాద్‌లోనే కొనసాగించి బిసి పేద మహిళా విద్యార్థినిలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ మహత్మజ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల మహబూబాబాద్‌లో కొనసాగేలా చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చినట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గండి వీరేందర్‌గౌడ్, శ్రీధర్, లింగాల వీరభద్రం, వీరన్న, వెంకన్న, వెంకట్‌గౌడ్, కుమారస్వామి, శంతన్ రామరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే8,(ప్రభాతవార్త):* మహబూబాబాద్ పట్టణకేంద్రంలోని ఎరువుల డీలర్ షాపులను మహబూబాబాద్ డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని ఎరువుల డీలర్ షాపులు కళ్యాణ్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, బాలాజి ఆగ్రిమాల్, కిసాన్ ఆగ్రిమాల్, ప్రాథమిక సహకార సంఘాలను తనిఖీ చేశారు. డీలర్ గోడౌన్‌లలో ఉన్న ఎరువుల స్టాక్ రిజిస్టర్‌లు, ఈపాస్ మిషన్‌లో ఎరువుల వివరాలను తనిఖీ చేశారు. ప్రతి బస్తాకు లెక్క ఉండాలని డీలర్‌లకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి ఉన్నారు.



## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ టౌన్,మే8,(ప్రభాతవార్త):*




కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాదించుకున్న పాత చట్టాలను కొనసాగిస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట శాపంగా మారాయన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికుల్లో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి పర్మినెంట్ చేయాలన్నారు. కొత్తగా వచ్చిన లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికుల బ్రతుకులు దుర్భరం అవుతాయని వెంటనే వాటిని రద్దుచేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, మంగిలాల్, ఆవుల వీరన్న, లక్ష్మి, ఎలేంద్ర, వెంకటమ్మ, శ్రీనివాస్, భాస్కర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జై బాపు,జై భీం,జై సంవిధాన్

నెల్లికుదురు,మే 8, ప్రభాతవార్త

ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమాలు మండలంలో కొనసాగుతున్నాయి.గురువారం మండలంలోని బంజర,శ్రీరామగిరి,మునిగలవీడు,రావిరాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు,కార్యకర్తలు పాల్గొని ప్రజల్లోకి పార్టీ చేపట్టిన జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యంను తెలుపుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు,నాలమాస తోత్రాద్రి,రాస వెంకట్‌రెడ్డి,బంజర గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మెజు అనీల్,మునిగలవీడు గ్రామశాఖ అధ్యక్షులు ఇసంపల్లి వెంకటేష్,శ్రీరామగిరి గ్రామశాఖ అధ్యక్షులు బెల్లి నర్సయ్య,o రావిరాల గ్రామశాఖ అధ్యక్షులు బండపల్లి క్రిష్టలతోపాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**తూ..తూ మంత్రంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్**

ఏఐసిసి ఆదేశాల మేరకు మండలంలో చేపడుతున్న జై బాపు,జై భీం,జై సంవిధాన్ ఉద్దేశ్యంను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లడంలో సఫలీకృతం కాలేకపోతున్నామని




పార్టీ శ్రేణులు బావిస్తున్నారు.జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమంను గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ జై బాపు,జై భీం,జై సంవిధాన్ ఉద్దేశ్యంను ప్రజలకు తెలియచేయాల్సిన నాయకుల ప్రసంగాలు కేవలం గ్రామానికి చేరుకోగానే గ్రామానికి వచ్చాము...బ్యానర్లు పట్టుకున్నామ..ఒకరిద్దరు మాట్లాడారా..ఇక అంతే అయిపోయిందనే రీతిలో గ్రామానికి చేరుకున్నంత సమయంలోపే జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమం అయిపోయిందనట్లుగా కార్యక్రమం నిర్వహిస్తుండటంపై సర్వత్ర విమర్శిస్తున్నారు. కారణం మండలంలో ఒకటి,రెండు గ్రామాలు మినహా ఎక్కువ గ్రామాల్లో పార్టీకి చెందిన రెండు వర్గాలుగా గ్రూపు తగాదాలు ఆయా గ్రామాల్లో బహిరంగా కన్పిస్తున్నారు, ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మా పేర్లు రాయలేదని ప్రజలు వాపోతుంటే, ఆయా గ్రామాల్లోని పార్టీ అధ్యక్షులకు ఏమాత్రం తెలియకుండా, ఇందిరమ్మ కమిటీల వారే పేర్లు రాసుకుంటుపోతే మేము ఇండ్లురాలేదని అంటున్న కాంగ్రెస్ పేద ప్రజలకు ఏమి సమాధానం చెప్పలేని నిస్సాయస్థితిలో ఉంటున్నామని అధ్యక్షులు వాపోతున్నారు.దీనితో పార్టీలో నాయకులు మధ్య సమైఖ్యపోయి, వర్గాలు ఏర్పాడుతున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతున్నారు.ఏది ఏమైనా మండలంలో పార్టీ పల్ల,పార్టీ వర్గాల పరిస్థితి నుండి పార్టీని ఏకతాటికి తేవడానికి ఎమ్మెల్యే స్పందించాలని, లేకుంటే రాబోవు ఎన్నికల్లో పార్టీకి నష్టం వాటిల్లే పరిస్థితి పొంచి ఉందని పార్టీ సానుభూతి పరులు,పార్టీపై అభిమానం ఉన్న ప్రజలు సైతం సూచిస్తున్నారు.



# తొర్రూరు వార్త

## గ్రూపులు పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

చిన్నగూడూరు,మే 8,ప్రభాతవార్త



మండలంలో గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ మండల నాయకులకు చురకలు అంటించారు. గురువారం మండలకేంద్రంలో జరిగిన పార్టీ సంస్థాగత నిర్మాణంకై ఏర్పాటు చేసిన సమావేశంలో పరిశీలకులు కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు పొట్ల నాగేశ్వరరావు రవళిరెడ్డి, జిల్లాపార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రునాయక్ మాట్లాడుతూ పార్టీ నిర్మాణమే మన బలం అన్నారు. పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీలో చేరికలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆర్మీకి అండగా భారీ ర్యాలీ

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 8




పహల్గాం ఉగ్రదాడికి బదులుగా పాకిస్తాన్ పై భారత ఆర్మీ జరిపిన సైనిక చర్య పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారత ఆర్మీకి అండగా మేమంతా మీ వెంటే ఉంటామని గురువారం మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ భారీగా నిర్వహించారు అలాగే ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఈ ర్యాలీలో భాగమయ్యారు ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య,బేతమల్ల చంద్రయ్య,గుజ్జునూరి బాబురావు, ఎంగిలి శ్రీను,రాము సలీం,నాగేల్లి సుధీర్,పరుపాటి రామన్న, వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## పాత తండాలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 8



మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయబడిన పాత తండా గ్రామపంచాయతీలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా గురువారం పర్యటించారు ఈ సందర్భంగా వారు ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి వాటి పురోగతిపై ఆరా తీశారు గ్రామంలో 29 మందికి ఇందిరమ్మ ఇల్లు లు మంజూరు కాగా 15 మంది మాత్రమే పనులు మొదలు పెట్టారని మిగతా 14 మంది త్వరగా పనులు ప్రారంభిస్తే ప్రభుత్వం మొదటి విడత బిల్లులు చెల్లిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే రవీందర్, పంచాయతీ కార్యదర్శి అశోక్, కూరెల్లి సతీష్ ,వీఆర్ఏలు ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు

## మృత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 8



మండలంలోని చిన్ననాగరం గ్రామంలో మాజీ ఎంపీపీ బైరు నర్సయ్య కుమారుడు బైరు శ్రీరాం ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ గురువారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మనోధైర్యం కల్పించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్,బైరు శ్రీనివాస్, తుమ్మనపల్లి సతీష్,కొయ్యడి యాకాంతం,మలిశెట్టి శ్యామ్, బైరు చిన్న బాలయ్య, బైరు వెంకటయ్య,యాదగిరి, ఉప్పలయ్య, వెంకన్న, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుడిపై కోతుల గుంపు దాడి

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 8



మండలంలో వృద్ధుడిపై కోతులు దాడి చేసిన సంఘటన బుధవారం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్ననాగరం గ్రామానికి చెందిన బైరు ఉప్పలయ్య కాల కృత్యాలకై బాత్రూం వైపు వెళ్తుండగా ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేశాయని ఆ దాడికి చెవి పూర్తిగా తెగిపోయింది హుటాహుటిన బాధితుడిని మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు గ్రామంలో విచ్చలవిడిగా కోతులు సంచరిస్తున్న ఏ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని గతంలో చాలామందిని కరిచిన సందర్భాలు ఉన్నాయని గ్రామ ప్రజలు గుర్తు చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల బెడద లేకుండా చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

## మండుటెండలో 'ఎర్ర సిందూరం'

**వైశాఖంలో చిగురించిన పుష్పాలు**

చిన్నగూడూరు,మే8,ప్రభాతవార్త



మండువేసవిలో వసంతాన్ని పంచే విధంగా తురాయి చెట్టు వైశాఖ మాసంలో ఆకులు రాల్చి పూలు పూసి రహదారికి ఇరువైపులా ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తూ చూపరులను కనువిందు చేస్తున్న సంఘటన గుడుంబాతండాలో రహదారి మార్గంలో వార్త కెమెరాకు చిక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాటించిన పచ్చని చెట్లు వేసవిలో ఆకులు రాల్చి ఎర్రటి పుష్పాలతో రోడ్డువైపులా విరబూసి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి ప్రేమికులు చెట్టు అందాలను తమ సెల్‌ఫోన్‌లు బంధిస్తున్నారు.

## తాటిచెట్టుపై పిడుగుపాటు

చిన్నగూడూరు,మే8,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణానికి దగ్గర్లో ఉన్న తాటిచెట్టుపై పడుగు పడడంతో చెట్టుపై మంటలు ఎగిసిపడ్డాయి. సాయంకాలం వచ్చిన గాలి దుమ్ము వర్షానికి ఒకేసారి భారీ శబ్దంతో తాడిచెట్టుపై పిడుగుపడింది. చెట్టు పక్కనే ఉన్న ఇంట్లో కొమ్ము ఎల్లమ్మ అనే మహిళ పిడుగు శబ్దానికి స్పృహతప్పి పడిపోగా వెంటనే ప్రథమచికిత్స అందించారు.

# రైతు కూలీలు హక్కులకై ఉద్యమించాలి

## .నేదునూరి రాజమోళి.

హసన్ పర్తి, మే 8, ప్రభాతవార్త.

రైతు కూలీలు తమ జీవితాలను బాగు చేసుకొనుటకు , హక్కులను సాధించుకొనుటకు ఉద్యమించాలని ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం రాష్ట్ర సమితి సభ్యులు నేదునూరి రాజమోళి తెలిపాడు. గురువారం మండలంలోని జయగిరి గ్రామ శాఖ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమోళి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. దేశ వ్యవసాయ రంగాన్ని సమీక్షి ంచి సుస్థిర అభివృద్ధి కొరకు సాగు భూమిని భూమిలేని నిరుపేద దళిత బహుజనులకి భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశాడు. ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ నేషనల్ కమిషన్ ఫర్ ఫార్మర్స్ పేరుతో రైతులకు కనీస మద్దతు ధర పంట పండించడానికి అయినా మొత్తం ఉత్పత్తి ఖర్చు వ్యయానికి 50 శాతం లాభం మార్జిన్ కలిపి ఇవ్వాలని 2004లో సూచించినప్పటికీ ఇప్పటికీ ఇవ్వకపోవడం ద్వారా రైతులు, వారిపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతు సంక్షేమం కోసం పెట్టుబడి డబ్బులు, కరెంటు సబ్సిడీ, విత్తనాలు అందచేయడం ద్వారా ఆహార ఉత్పత్తులు పెరిగి వ్యవసాయ రంగం అభివృద్ధి చెంది దేశం వృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయ రంగం మీద ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు పెరగాలన్నారు. మౌలిక సదుపాయాలను రైతుకు అందుబాటులో తేవాలి బేషరత్తుగా రైతు రుణాలు మాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగు హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జయగిరి గ్రామ నూతన శాఖ ఎన్నుకొనడం జరిగింది. శాఖ కార్యదర్శిగా గడ్డం చంద్రమోళి, సహాయ కార్యదర్శిలుగా నన్నే బోయిన జంపయ్య, పిట్టల రవి లను ఎన్ను కొనడం జరిగింది. రేణిగుంట్ల ఎల్ల స్వామి రేణిగుంట్ల సాంబయ్య, రేణిగుంట్ల సంజీవ, గొర్రె ప్రభాకర్, రేణిగుంట్ల కమలాకర్, అశోక్, దండ బోయిన రవీందర్, ఆర్ కిష్టయ్య, యాటకాయల



# కార్మికులతో నాకు ఆత్మీయ బంధం ఉంది

## .మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్.

హసన్ పర్తి, మే 8, ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 54వ డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల స్లీపర్ కంపెనీ కార్మికులతో అనేక ఏళ్లుగా నాకు ఆత్మీయ బంధం ఏర్పడి ఉందని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్ తెలిపాడు. కార్మిక దినోత్సవం లో భాగంగా బుధవారం ఎల్ పి సి కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుటకు విచ్చేసిన ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కంపెనీ స్థాపన కోసం స్థానిక ప్రజలతో కలిసి కృషి చేయడం మరచి పోలేనని గుర్తు చేశాడు. 1993 లో స్థాపించిన కంపెనీ. కాలక్రమంలో కంపెనీ నష్టాల బాటలో నడవడం ఆ తరువాత 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక మళ్ళీ కంపెనీ ని తెలిపించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. కార్మికులతో నాకు అనుబంధం, అనుభవపూర్వక సంబంధం ఉందని,కార్మికుల కష్టసుఖాలు, హక్కులు కోసమే మే నెల మొత్తం కార్మిక మాసోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్మికుల కోసం పని ప్రదేశాల్లో యాజమాన్యాలు అన్ని వసతులు కల్పించాలని యాజమాన్యానికి సూచించాడు. తాను ఎప్పుడు కార్మికుల పక్షాన పోరాడుతానని, కార్మికులు సైతం యాజమాన్యాలకు సహకరించాలని తెలుపుతూ కార్మికుల హక్కులను సాధించుటకు వారధిగా పని చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చాడు. న్యాయపరంగా కార్మికుల కు జరగాల్సిన హక్కులకై యాజమాన్యంతో పోరాడుతానని తెలిపాడు. ఈ సందర్భంగా కొంతమంది కార్మికులు తమ సమస్యలను, ఎల్పీసీ కంపెనీలో జరుగుతున్న అన్యాయాలను వినయ భాస్కర్ దృష్టికి తీసుకొచ్చారు.కాంట్రాక్ట్ కార్మికులు, కంపెనీ కార్మికులు అని కార్మికులను విభజించడంతో చాలామంది కార్మికులకు సరైన వేతనాలు అందడం లేదని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంపెనీ జీఎం గణేష్, ఇంచార్జీ సిన్హా, కార్మిక సంఘాల నాయకులు నాయిని రవి, తిరుపతి, రమణా చారి, బిక్షపతి, సురేందర్, సదానందం, సాయిలు, వెంకటేశ్వర్లు, రమేష్ నాయకులు కోలెపాక రఘు, శ్రీధర్, కుమార్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# అందరికి అప్పుడు.. మన ప్రభాకర్ అన్న

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా గురువారం భారీ కేకును కట్ చేసి, పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతుగా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తి, అందరికి అప్పుడు మన ప్రభాకర్ అన్న అని, ఎన్ఎస్యూఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన మహా నాయకుడని, కరీంనగర్ ఎంపిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడన్నారు. నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ప్రే దాడి చేసిన తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఎంపిలందరిని ఒక తాటిపై తీసుకువచ్చి సోనియాగాంధీని, ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్ని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. విద్యార్థి నేతగా అంచలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో చురుకైన మంత్రిగా వ్యవహరిస్తున్న గొప్ప నాయకుడని రమేష్ కొనియాడారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కేకు కట్ చేసి తినిపిస్తే, ఆయన తిరిగి తనకు తినిపిస్తూ ప్రేమగా రమేష్ అని అనడం చాలా సంతోషకరమన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, వినోద్రెడ్డి, మొలుగూరి సదయ్య, పూదరి రేణుక శివకుమార్, ముద్దమల్ల రవి, పంజాల అజయ్, యండి సజ్జు, వాసాల రామస్వామి, యాట్ల అశోక్లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు గొర్ల కాపరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కమలాపూర్, ప్రభాత వార్త:

ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. స్థానిక యాదవ కమ్యూనిటీ హాల్ లో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మండల కమిటి సమావేశం కాల్వ కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవ, కురుమలను మోసం చేసినట్లే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ, కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చలేదని, అవినీతి సాకుతో గొర్రెలివ్వకుండా డిడిల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో లేవని, గొర్రెల కాపరులపై రాష్ట్రవ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగు తున్నాయని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




# వార్షికోత్సవ సభకు తరలిరావాలి

గూడూరు, మే 8, ప్రభాతవార్త

ఈనెల 28న హైదరాబాదులో జరగనున్న చాకలి ఎస్సీ సాధన సమితి 8వ వార్షికోత్సవ మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు చాకలి శ్రీలక్ష్మి ్మ కోరారు.



ఈ మేరకు గురువారం గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో వార్షికోత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ వార్షికోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు పసునాది విజయ్, ముదిగొండ వెంకటప్పయ్య, చాగంటి భీముడు, సిరికొండ సాయిలు, మడి పెద్ది శ్రీనివాస్, రాసమల్ల వెంకన్న, సందిపేట చిట్టిబాబు, బుచ్చి రాములు, రాసమల్ల యాకయ్య, సట్ల వెంకన్న పాల్గొన్నారు.

# గంగారం తహసిల్దార్ గా బాలకిషన్

గంగారం మే 08ప్రభాతవార్త



గంగారం నూతన తహసీల్దార్ గా బదిలీపై వచ్చిన బాలకిషన్ గురువారం బాధ్యతలు చేపట్టారు గతంలో గంగారం లో పనిచేసిన సత్యనారాయణ ఖమ్మం బదిలీ కావడంతో ఆయన స్థానంలో తొర్రురు నుండి బాలకిషన్ బదిలీపై వచ్చారు కాగా గురువారం విధుల్లో చేరారు

# హనుమకొండలో ఐరా హాస్పిటల్ ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

మే 8, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ లో గురువారం ఐరా పిల్లల హాస్పిటల్ ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికి అందుబాటులో పిల్లల హాస్పిటల్ 24 / 7 వైద్య సదుపాయం ఉండటం గర్వకారణం అని అన్నారు. బాలసముద్రం లోని ఏకాశీల పార్క్ పక్కన గల ఈ హాస్పిటల్ లో అనుభవం గల డాక్టర్స్ ఉన్నారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమం లో హనుమకొండ జిల్లా వైద్యధికారి డా. అప్పయ్య, హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఏ. నవీన్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ డి.సాయిచందర్, డాక్టర్ ఎం.రాజా, డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ అరుణ్, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ అరవింద్, డాక్టర్ రమేశ్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో జిల్లాను ముందుంచాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పని తీరు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సామాజిక ఆరోగ్యకేంద్రములో ప్రసూతి సేవలతో పాటు డెలివరీలు నెలకు 50కి తగ్గకుండా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 15కి తగ్గకుండా డెలివరీ లు చేయాలని సూచించారు. అలాగే గర్భిణి స్త్రీకి సంబంధించి రిజిస్ట్రేషన్ నుండి మొదలు కొని ప్రసూతి అయ్యేవరకు సేవాలోపం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తర్వాత గర్భిణీ ప్రసూతి సేవల్లో ఎలాంటి సేవాలోపం జరుగకుండా అవసరమైతే పై ఆసుపత్రులకు సమయాభావం లేకుండా తొందరగా పంపించాలన్నారు జిల్లాలో మాతృ మరణాలను సున్నా కు తీసుకురావాలని సూచించారు. ప్రతీ సబ్‌సెంటర్‌లో రోజుకి 50కి



తగ్గకుండా వీటి సేవలు నిర్వహించాలని.. అలాగే సబ్ సెంటర్ స్థాయిలో రిజిస్టర్ లు, రికార్డు లు పూర్తిగా నవీకరించాలని అలాగే అన్ని రిజిస్టర్‌లలో అన్ని వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు వివిధ సేవల వివరాలు తప్పులు లేకుండా ప్రతి విషయం పూర్తిగా రికార్డు చేయాలన్నారు. గీతీ పై ప్రత్యేక శ్రద్ధ తీస్కుంటూ సబ్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల స్థాయిలో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి గీతీ నోటిఫికేషన్ పెంచాలని వైద్యాదికారులకు సూచించారు. జిల్లాలో అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న కంటి పరీక్షలను జూన్ 15నాటికి పూర్తి చేయాలని శీతీశీర టీంలకు సూచించారు జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి టి.హబ్‌కి పంపే రక్తనమూనాలను కనీసం 25కి తగ్గకుండా టి.హబ్ కి పంపాలన్నారు. ఈ ఎండా కాలములో వడదెబ్బకి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, తగిన ఆరోగ్య సలహాలు, తగినన్ని వీళీళీ పాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు చివరిగా ప్రతీఒక్కరు సమయ పాలన పాటించి ప్రజలకు వైద్య సేవలు అందించడం లో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. లేని పక్షం లో అట్టి ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ సమీక్షా సమావేశములో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కె.మల్లికార్జున్ రావు, జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ కో ఆర్డినేటర్ డా.వీరంజనేయులు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.డి.రవీందర్ గౌడ్, డా.స్వర్ణ కూమారి, డా.సుధీర్, డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్, సామాజిక ఆరోగ్య కేంద్రాల సూపరింటెండెంట్ లు, స్పెషలిస్ట్ వైద్యులు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎస్పీ ప్రత్యేక చొరవతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 650 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, మరియు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఉచితంగా మందులు



అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీసులు రాత్రింబవళ్ల పని చేయడంతో పాటు, ప్రతి రోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేదుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే మంచిదన్నారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన యశోద హాస్పిటల్ వైద్యులకు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సీఐలు, నరేష్ కుమార్, మల్లేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం నగేష్ శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఈనెల 20 నుంచి పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :*

విద్యార్థులు కోరిక మేరకు వేసవి సెలవులలో వసతి గృహాలు తెరిచినా నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి.(నాన్ ప్రొఫెషనల్) నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ఈనెల 20వ తేది నుంచి నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి పేపర్ ఈనెల 20వ తేది, రెండవ పేపర్ 22వ తేదీన, మూడవ పేపర్ 24వ తేదీన, నాల్గవ పేపర్ మే 27వ తేది, ఐదవ పేపర్ 29వ తేదీన, ఆరవ పేపర్ 31వ తేదీన మధ్యహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అన్నారు.

**- ఈనెల 21నుంచి ఎంసీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు..:**

విద్యార్థులు కోరిక మేరకు వేసవి సెలవులలో వసతి గృహాలు తెరిచినా నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.సి.ఎ. నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ఈనెల 21వ తేది నుంచి నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ అసిం ఇక్బాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి పేపర్ ఈనెల 21వ తేదీన, రెండవ పేపర్ 23న, మూడవ పేపర్ 26న ఉదయం 10గంటల నుంచి మధ్యహ్నం ఒంటిగంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌లో చూడవచ్చు అన్నారు.

**- ఈనెల 17నుంచి ఎంబీఏ నాలుగో సెమిస్టర్ పరీక్షలు..:**

విద్యార్థులు కోరిక మేరకు వేసవి సెలవులలో వసతి గృహాలు తెరిచినా నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.బి.ఎ. నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ఈనెల 17వ తేది నుంచి నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి పేపర్ ఈనెల 17వ తేదీన, రెండవ పేపర్ 19వ తేదీన, మూడవ పేపర్ 21వ తేదీన, నాల్గవ పేపర్ 23వ తేదీన, ఐదవ పేపర్ 26న, ఆరవ పేపర్ 28న, ఏడవ పేపర్ 30వ తేదిన ఉదయం 10గంటల నుంచి మధ్యహ్నం 1.00 గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు అన్నారు.

# సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం సరస్వతి పుష్కరాల విధులు, పనులు పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. పుష్కరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని అన్నారు. తహసీల్దార్లు, ప్రోటోకాల్ విధులు, ఎంపిడిఓలు పారిశుద్య విధులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుద్య పనులు పూర్తి చేసి పరిశుభ్రం చేయాలని సూచించారు. పారిశుద్య కార్యక్రమాలు పర్యవేక్షణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమయం చాలా తక్కువ ఉందని పనులు, ఏర్పాట్లు. ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సరస్వతి. మాతా విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్, ఉచిత అన్నదానం ఇలా ప్రతి అంశాన్ని పర్యవేక్షణ చేసేందుకు నియమించిన అధికారులు శుక్రవారం నుండి పటిష్ట పర్యవేక్షణ చేయాలని, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారుఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# లోగో డిజైన్ కమిటీ మెంబర్‌గా ఆచార్య ఈసం నారాయణ

*ఎడ్యుకేషన్ కేయూ, మే 8 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ ఆచార్యులు కేయూఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణకు జాకారం గ్రామం, ములుగు జిల్లా లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన "సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ" విశ్వవిద్యాలయ లోగో తయారు చేసే ముగ్గురు "లోగో డిజైన్ కమిటీ" లో ఒకరిగా నియమిస్తూ, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వై.ఎల్. శ్రీనివాస్ నుంచి ఉత్తర్వులు అందుకున్నట్లు ఆచార్య నారాయణ తెలిపారు, ఆచార్య నారాయణ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య. కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# నల్ల బ్యాడ్జీలతో పాత్రికేయుల నిరసన

*నర్మెట, మే 8 ప్రభాతవార్త :*



సాక్షి ఎడిటర్ ధనం జయరెడ్డిపై పోలీసుల దాడిని నిరసిస్తూ మండల పాత్రికేయులు గురువారం నర్మెట చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సమాజానికి నాలుగు స్తంభాలలో ఒకటైన పత్రిక స్వేచ్ఛను హరిస్తూ ప్రజాస్వామికంగా అణిచివేయడం దాడులకు పూనుకోవడం భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని, ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారం. నిరసనలో రంగరాజు వెంకటరమణారావు, చిర్ర వెంకటరెడ్డి, భీం సింగ్, గుర్రాల దయాకర్ రెడ్డి, ఎండి జైరుద్దీన్, ప్రజ్ఞా పురం సత్య నారాయణ, కొంపల్లి భాస్కర్, చౌదవరం సిద్దు, బుడికె వినోద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

